23 ఏళ్ళుగా కాకతీయ మ్యారేజెస్ సౌజన్యంతో నిర్విరామంగా నడుస్తున్న మాసపత్రిక

కమ్మ వైభవం

www.kammavaibhavam.in

జులై 2026 సంపుటి: 23 సంచిక: 4 వెల: రూ.20

విజయ్‌కాంత్ ఆశయాల బాటలో డీఎండీకే సైలెంట్ వారియర్

-ఎల్.కె. సుధీష్ MP

kaakateeya MARRIAGES

TG: 9390 999 999 | AP: 9391 999 999 | KA: 9396 999 999 | TN: 9383 999 999

kaakateeya
MARRIAGES

"శతమానం భవతి"

"కాకతీయ" మ్యారేజెస్ ద్వారా కుదిరిన "కమ్మ" వధూవరుల వివరాలు.

నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం కాకతీయవారి సొంతం.

కృష్ణా జిల్లా, విజయవాడ వాస్తవ్యులు
శ్రీ కోవెలమూడి వెంకటఅప్పారావు - శ్రీమతి నళిని గార్ల కుమార్తె
డా. వేదశ్రీ MBBS, MS కు
గుంటూరు జిల్లా నుండి విజయవాడలో సెటిల్డ్ అయిన
శ్రీ ధూళిపాళ్ల శ్రీనివాసప్రసాద్ - శ్రీమతి రాధాదేవి గార్ల కుమారుడు
కృష్ణమోహన్ B.Tech, MS, (USA)తో
కాకతీయ మ్యారేజెస్ నుండి వివాహం కుదిరి,
7.5.2026న పెద్దల సమక్షంలో
అతివైభవంగా వివాహం జరిగినది.
నూతన వధూవరులకు కాకతీయ మ్యారేజెస్ నుండి
దివ్యమంగళ ఆశీస్సులు తెలియజేస్తున్నాము.



నాలుగు దశాబ్దాల పైబడిన 'కాకతీయ' చరిత్రలో దాదాపు పాతికేళ్ల అనుభవం నవీన సొంతం. వృత్తి జీవితంలో ఆమె సంపాదించిన అనుభవసారాన్ని రంగరించగా వచ్చిందే ఈ పుస్తకం. తన ఆలోచనలు, ఆవేదన, సలహాలు, సూచనలతో రూపుదిద్దుకున్న దీనిని ఓ పుస్తకంగా పరిగణించడం కన్నా చెయ్యి పట్టి నడిపించే ఆప్తుడిగా చెప్పుకోవడం కరెక్ట్. ఈ పుస్తకం తప్పటడుగులను సరిదిద్దుతుంది. తప్పు చేయకుండా అడ్డుకుంటుంది. చేయి పట్టుకుని నడిపిస్తుంది. అమ్మలా లాలిస్తుంది. తండ్రిలా ఓదారుస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే బంధాలను భద్రపరుస్తుంది. తన ప్రతి అనుభవం ప్రతి ఇంట ఓ పాఠం కావాలన్న ఓ మంచి ఉద్దేశంతో నవీన తీసుకొచ్చిన ఈ పుస్తకంలోని అక్షరాలు మనతో మాట్లాడతాయి. మనల్ని అర్థం చేసుకుంటాయి. కొత్త బంధాలను మనసు పొరల్లో నిక్షిప్తం చేస్తాయి. అందమైన అనుబంధాలను సృష్టించుకోవడమే పెళ్లి. వివాహం తర్వాత ఇరువైపుల తల్లిదండ్రులు ఎలా వ్యవహరించాలన్నదే ఈ పుస్తకం ముఖ్య ఉద్దేశం.

ఈ పుస్తకాన్ని ఆన్‌లైన్‌లో చదువుకునేందుకు
క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.

కమ్మ వైభవం

మాసపత్రిక

సంపుటి: 23, సంచిక: 4, పేజీలు: 36

జులై 2026, వెల: రూ.20/-

చందాదారుగా చేరండి

4 సంవత్సరాల చందా

రూ. 1770

ఎడిటర్ & పబ్లిషర్ :

యలమంచి చిరంజీవిరావు

ఫోన్: 9391 999 999

చీఫ్ ఎడిటర్ :

త్రిపురనేని హనుమాన్ చౌదరి

కమ్మ వైభవంలో ప్రచురించిన ఆయా రచయితల రచనలలోని సమాచారం, అభిప్రాయాలకు పత్రికా యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. -ఎడిటర్

వివరాలకు :

8008 5678 98ను సంప్రదించగలరు

101, 102, విజయశ్రీ అపార్ట్‌మెంట్స్, మాంగళ్య షాపింగ్ మాల్ వెనుక, కమ్మసంఘం పక్కలైన్, అమీర్‌పేట్, హైదరాబాద్-500 073

email: kamma2004@gmail.com

www.kammavaibhavam.in

పాఠకుల అశేష ఆదరాభిమానాలతో 22 ఏళ్లకు పైగా విజయవంతంగా నడుస్తున్న **'కమ్మ వైభవం'** వేలాదిమంది కమ్మవారి సక్సెస్ స్టోరీలు ప్రచురించింది. కమ్మవారికి సంబంధించి ప్రపంచంలో ఎక్కడ ఏమూల ఏ చిన్న కార్యక్రమం జరిగినా వెలుగులోకి తీసుకొచ్చింది. **'కమ్మ వైభవం'**లో ప్రచురితమైన ఏదైనా సమాచారం మీకు ఏ రూపంలో కావాలన్నా మమ్మల్ని నిరభ్యంతరంగా సంప్రదించవచ్చు.

- 9391 999 999

ఈ సంచికలో

బంధాలకు డిజిటల్ టచ్: ముత్యాల హరీశ్ చౌదరి 4

ఎడిటోరియల్ 5

తల్లి డిక్లరేషన్ చాలు 6

డీఎండీకే 'సైలెంట్ వారియర్'
ఎల్.కె. సుధీష్ 7

అందరి శ్రేయోభిలాషి
మండవ మురళీకృష్ణ 13

క్యాన్సర్ బాధితుల ఆశాజ్యోతి
బసవతారకం ఆసుపత్రి 19

పొగాకు రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి
బెజవాడ వెంకట్రావు 23

గణపతి దేవుడా? ప్రతాప రుద్రుడా?
కాపయ్య నాయకుడా? యడ్లపల్లి అమర్నాథ్ 25

కమ్మవారి పేరంటాళ్ళు.. కవులూరి అచ్చమ్మ
డా. కోనేరు లక్ష్మీప్రమీల 27

జీవన మకరందం
విడాకులకు కూలింగ్ సమయంపై కోర్టు స్పష్టత 29

అడుసుమిల్లి కృష్ణ ప్రియ 30

త్రిపురనేని కలం 31

నవీన కాలమ్ 32



కమ్మ వైభవం మాసపత్రిక నెలనెలా మిమ్మల్ని పుస్తక రూపంలో పలకరిస్తోంది. నాలుగేళ్ల చందా రూ. 1770 మాత్రమే. కమ్మ వైభవం

(HDFC A/C 50200079834422, IFSC CODE: HDFC0001627, HDFC Bank, Ameerpet Hyd) పేరిట మీ చందాను చెల్లించవచ్చు. లేదంటే, 93400 99993 నంబరుకు ఫోన్ పే, గూగుల్ పే వంటి డిజిటల్ మాధ్యమాల ద్వారా కూడా చందా చెల్లించవచ్చు.

Scan QR to pay

KAMMA VYBHAVAM

HYDERA | TID : 62748600

Printed, Published, Edited & Owned by Y.Chiranjivi Rao, Printed at KALA JYOTHI PROCESS Pvt. Limited, 1-1-60/5, R.T.C. Cross Roads, Musheerabad, Hyderabad-500 020. A.P., Published at 118, 120, Sanali Apts, Behind Chermas, Ameerpet, Hyderabad - 500 073, A.P. Editor : Y.Chiranjivi Rao.

బంధాలకు డిజిటల్ టచ్...

ముత్యాల హరీశ్ చౌదరి సంచలనం

టెక్స్ట్, ఫొటోలు, వీడియో, ఆడియో కాల్స్‌తో సాగిపోతున్న డిజిటల్ కమ్యునికేషన్‌కు స్పర్శ రూపంలో మరో సంభాషణా మార్గాన్ని కనుగొన్నారు.. ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం నారాయణపురానికి చెందిన ముత్యాల హరీశ్ చౌదరి. ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ సంస్థకు చెందిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇటీవల ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన గ్లోబల్ 10,000 ఏఐడీఈఎస్ పోటీలో ఈ ఆవిష్కరణను ప్రదర్శించి, సత్తా చాటారు. ఈ పోటీలో 115 దేశాల నుంచి వేల మంది పాల్గొన్నారు . పలు దశల వడపోత తర్వాత 1,000 మందిని ఎంపిక చేశారు. ఇందులో 300 మందిని వడబోసి చివరగా 50 మందిని తుది పోటీలకు అర్హత కల్పించారు. చివరి దశలో కమ్యూనిటీ ఓటింగ్ ద్వారా 20 మందిని విజేతలుగా ప్రకటించారు. ఇందులో హరీశ్ చౌదరి చోటు దక్కించుకున్నారు. తాకే అనుభూతినిచ్చే సాంకేతికత (హ్యాప్టిక్ టెక్నాలజీ)తో హరీశ్.. సెన్స్‌సింక్ అనే యాప్ రూపొందించారు. దీని ద్వారా స్పర్శ ఆధారిత సంకేతాల ద్వారా యూజర్లు తమ భావాలను వైబ్రేషన్ రూపంలో రియల్ టైమ్‌లో పంపించుకోవచ్చు. ఉదాహరణకు ఈ యాప్ ద్వారా మనం ప్రేమను వ్యక్తీకరించాలనుకుంటే గుండె లయలా వైబ్రేట్ అయ్యే ఐచ్ఛికాన్ని నొక్కొచ్చు. తద్వారా అవతలివారికి అది వెంటనే చేరువై మన భావాన్ని గుండె లయలాంటి వైబ్రేషన్ రూపంలో వ్యక్తీకరిస్తుంది. మృధువైన వైబ్రేషన్‌కు కౌగిలి అని, తీవ్రంగా కంపించే ఐచ్ఛికానికి అలర్ట్ అని.. పలు ఐచ్ఛికాలను వర్గీకరించారు. ఈ ప్రాజెక్టు ప్రధానంగా దృష్టి, వినికిడి లోపమున్న వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని హరీశ్ తెలిపారు. 4 నెలల పాటు సాగిన ఏడబ్ల్యూఎస్ పోటీలో వివిధ దశలను విజయవంతంగా దాటిన హరీశ్.. ఉత్తర అమెరికా ప్రాంతీయ ఛాంపియన్స్ లో చోటు సంపాదించారు. 15 వేల డాలర్లతో పాటు 1500 ఏడబ్ల్యూ ఎస్ క్రెడిట్లు గెలుచుకున్నారు. *(ఈనాడు సౌజన్యంతో..)* KV

భార్యతో మాట్లాడకపోవడం క్రూరత్వం కాదు

సంసారంలో తలెత్తే చిన్న గొడవల కారణంగా దంపతులు పలకరించుకోకపోవడం సహజమేనని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. 13 రోజులు భార్యతో మాట్లాడకపోవడాన్ని క్రూరత్వంగా భావించలేమని స్పష్టం చేసింది. ఒమన్‌లో ఉన్న భర్త ఫోన్ చేయకపోవడం వల్లే ఇండియాలోని భార్య ఆత్మహత్యకు పాల్పడిందన్న ప్రాసిక్యూషన్ వాదనను తప్పుపట్టింది. ఐపీసీ సెక్షన్ 498ఎ కింద భర్తకు తమిళనాడులోని ట్రయల్ కోర్టు విధించిన శిక్షను రద్దు చేసింది.

వివాహ సంబంధాల కోసం www.kaakateeya.comను క్లిక్ చేయండి | పాత సంచికల కోసం www.kammavaibhavam.inను క్లిక్ చేయండి

ఎడిటర్ కాలమ్

"వి డాకుల కోసం ఐదేళ్లు పోరాడి.. కోర్టు గదిలో ఒక్కటై.." అంటూ ఇటీవల నేను చూసిన ఒక వార్త నన్ను బాగా కదిలించింది. ఐదేళ్లపాటు విడాకుల కోసం పోరాడిన ఓ జంట చివరకు కోర్టు గదిలోనే మళ్లీ కలిసి ఉండాలని నిర్ణయించుకున్న అరుదైన ఘటన దిల్లీలో జరిగింది. ఈ వార్త హెడ్డింగ్ చూడగానే ఎలా సాధ్యమైందన్న ఉత్సుకత నాలో కలిగింది. ఆసక్తిగా చదివి అసలు విషయం ఏంటో తెలుసుకోగానే మనసు ద్రవించింది. ఎందుకంటే ఈ కాలపు దంపతులు అన్యోన్యత విషయంలో ఏం కోల్పోతున్నారో ఈ వార్త ద్వారా నేను మరోసారి నిర్ధారించుకున్నాను.

2020లో పెళ్లి చేసుకున్న దిల్లీలోని ఓ జంట మధ్య కొన్నాళ్లకే విబేధాలు తలెత్తాయి. వెంటనే విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారు. న్యాయవాదుల ఫీజులు, ఇతర ఖర్చుల కారణంగా ఇరువురి కుటుంబాలు ఆర్థికంగా నష్టపోయాయి. ఈ బాధతో వివాహిత తండ్రికి గుండెపోటు వచ్చింది. డబ్బుల్లేక చివరకు ఆయనను ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. విషయం తెలుసుకున్న ఆమె భర్త ఊరకే ఉండలేదు. "త్వరలోనే విడిపోతున్నాం కదా.. నా భార్య తండ్రికి ఏమైతే నాకెందుకు" అని అనుకోలేదు. తమ మామగారిని గురుగ్రామ్‌లోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చి.. ఆయన తిరిగి కోలుకొనేలా చేశారు. ఆ తర్వాత వాళ్ల విడాకుల కేసు మళ్లీ విచారణకు వచ్చింది. దంపతులు కోర్టు ముందు హాజరయ్యారు. ఇప్పటికీ మీరు విడాకులు తీసుకోవాలని అనుకుంటున్నారా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. వెంటనే కోర్టు గదిలో ఉన్న భార్య తన వద్ద ఉన్న విడాకుల పత్రాలను చింపేసింది. అంతేకాదు ఒక్కసారిగా భర్త దగ్గరకు వెళ్లి అతడ్ని హత్తుకొని ఏడ్చేసింది. ఆపై తాము విడాకులు తీసుకోమని... కలిసే ఉంటామని ఇద్దరూ కలిసి కోర్టుకు తెలియజేయడంతో వారి కథ సుఖాంతమైంది.

ఈ కథలో మనం తెలుసుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ముఖ్యంగా కొత్తగా పెళ్లి అయిన వాళ్లకు ఈ కథ ఒక గుణపాఠంగా చెప్పవచ్చు. ఎందుకంటే ఈ దిల్లీ జంటే కాదు... చాలా మంది మధ్య వివాహం జరిగిన కొన్నాళ్లకే గొడవలు వస్తున్నాయి. వెనువెంటనే వాళ్లు విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కేస్తున్నారు. ఇదంతా చాలా వేగంగా జరిగిపోతుంది. పొరపొచ్చాలు అనేవి దూదిపింజాలు వంటివి అనేది మనం గుర్తుంచుకోకపోతే ఇలానే జరుగుతుంది. ఇక్కడ భర్త తన మామ గారిని తండ్రిలా భావించాడు కాబట్టే అతడికి కావాల్సిన ఖరీదైన వైద్యాన్ని చేయించాడు. అతడిలో ఉన్న మానవత ఆమెను కదిలించింది. తన తండ్రి కోసం అంతగా తపించిన వ్యక్తి... రేపు నా కోసం ఇంతకుమించి చేయగలడని నమ్మింది. ఆ విశ్వాసం భార్యకు భర్త కలిగించగలిగితే ఎలాంటి గొడవలు వాళ్లని వేరు చేయలేవు.

భార్యభర్తల మధ్య గోడవలు రాకుండా ఉండాలంటే అర్థం చేసుకోవడం, గౌరవించడం, ప్రేమగా మాట్లాడడం అనేది ముఖ్యం. ఇవే అనుబంధానికి అసలు బలం. భార్యను గానీ, భర్తను గానీ ఎప్పుడూ చిన్నచూపు చూడకండి. గౌరవం ఉంటే గొడవలకు చోటుండదు. మాటతీరులో ప్రేమ ఉండాలి. కఠినమైన మాటలు, ఎత్తిపొడిచినట్లుగా మాట్లాడటం ప్రధానంగా గొడవలకు కారణం. మృదువైన మాటలు మనసులను దగ్గర చేస్తాయి. ఒకరికొకరు తమ భావాలను గౌరవించండి. ప్రతి ఒక్కరికి తమ సొంత అభిప్రాయాలు, భావాలు ఉంటాయి. వాటిని తేలికగా తీసుకోకండి. ఆప్యాయతను చూపించండి. ప్రేమగా మాట్లాడటం, చిన్న చిన్న సర్‌ప్రైజ్‌లు చేయడం అనుబంధాన్ని బలపరుస్తాయి.

ఇతరులతో పోల్చడం చేయకండి. ఎందుకంటే ఎవరితోనో పోల్చడం వల్ల అసంతృప్తి, బాధ, దూరం పెరుగుతాయి. జీవిత లక్ష్యాలను కలిసి నిర్ణయించుకోండి. ధనం, పిల్లలు, భవిష్యత్తు వంటి విషయాల్లో ఒకే దిశగా ముందుకు సాగండి. ఒక మంచి మాట ఒక గొడవను ఆపుతుంది. ఒక మంచి మనసు ఒక జీవితాన్ని కాపాడుతుంది. ఒకరి మాట ఒకరు వినాలి. మధ్యలో అడ్డుకోవద్దు. శాంతంగా విని, అర్థం చేసుకుని స్పందించడం అనుబంధాన్ని బలంగా చేస్తుంది. కోపం వచ్చినప్పుడు ఆగండి. కోపంలో చెప్పే మాటలు గాయాలుగా మారుతాయి. కొన్ని నిమిషాలు ఆగి, శాంతంగా మాట్లాడండి. చిన్న విషయాలను పెద్దవి చేయవద్దు. చిన్న చిన్న విషయాలపై వాదనలు పెంచుకోవద్దు. సర్దుకుపోవడం కూడా ప్రేమలో భాగమే.

రోజూ కొంత సమయం అయినా కలిసి గడపండి. ఇది దగ్గరితనాన్ని పెంచుతుంది. క్షమించడం అలవాటు చేసుకోండి. తప్పులు అందరూచేస్తారు. క్షమించడం వల్లే బంధం నిలుస్తుంది. ప్రేమను ఎప్పుడూ వ్యక్తపరచండి. "నువ్వు నాకు ముఖ్యం" అనే భావాన్ని మాటల్లో లేదా పనుల్లో చూపించండి. గెలవడం కాదు, కలిసి ఉండడం ముఖ్యం. తప్పు ఎవరిది అనే కంటే, పరిష్కారం ముఖ్యం. ప్రేమ, అర్థం చేసుకోవడం, సహనం ఉంటే... ఎలాంటి గొడవ వచ్చినా దానికదే తొలగిపోతుంది. ఇద్దరం ఒకరై, ఒకరు కాదు.. ఒకరికొకరై అన్న భావనతో కలిసికట్టుగా ముందడుగు వేయాలి. అహం అసలు మీ మనసులోకి రానీయకండి. ప్రేమతో మాట్లాడండి. గౌరవంతో నడుచుకోండి. అర్థం చేసుకొని బతకండి. అప్పుడు మీ అనుబంధం అందరికి ఆదర్శంగా మారుతుంది.

KV

తల్లి డిక్లరేషన్ చాలు..

దంపతుల మధ్య వివాదం తలెత్తి వేర్వేరుగా జీవిస్తున్న సందర్భంలో మైనర్ పిల్లల పాస్ పోర్ట్ కోసం చేసే దరఖాస్తులో తల్లిదండ్రులిద్దరూ సంతకాలు చేయాల్సిన అవసరం లేదని హైకోర్టు స్పష్టం చేసింది. మైనర్ చిన్నారి సంరక్షణ చూస్తున్న సింగిల్ పేరెంట్ సంతకం చేసి నిర్దిష్ట ఫార్మాట్‌లో డిక్లరేషన్ సమర్పిస్తే పాస్ పోర్ట్ జారీ చేయొచ్చని తెలిపింది. మైనర్ కుమార్తెకు పాస్ పోర్ట్ జారీ చేయాలంటే భర్త నుంచి విడాకులు తీసుకున్నట్లు లేదా నిర్దిష్టకాలం నుంచి ఆయన నుంచి వేరుగా ఉంటున్నట్లు కోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సమర్పించాలని ఓ ఒంటరి మహిళను పాస్ పోర్ట్ అధికారులు కోరడాన్ని ఏపీ హైకోర్టు తప్పుబట్టింది. విడాకుల కేసు పెండింగ్ లో ఉండి.. ఒంటరి మహిళలు తమ మైనర్ పిల్లల పాస్ పోర్ట్ కోసం చేసుకొనే దరఖాస్తులో తండ్రి సంతకం అవసరం లేదని సుప్రీంకోర్టుతో పాటు వివిధ హైకోర్టులు స్పష్టమైన తీర్పులిచ్చాయని గుర్తు చేసింది. ప్రస్తుత కేసులో.. పిటిషనర్ షబానా ఒంటరి తల్లి నిర్వచనం పరిధిలోకి వస్తున్నందున భర్త సమ్మతితో సంబంధం లేకుండా తన కుమార్తెకు పాస్ పోర్ట్ పొందే అర్హత ఆమెకు ఉందని తెలిపింది. ఆమె దరఖాస్తును పరిగణనలోకి తీసుకొని ఆమె కుమార్తెకు పాస్ పోర్ట్ జారీచేయాలని పాస్ పోర్ట్ అధికారులను ఆదేశించింది. ఈ మేరకు న్యాయ మూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ ఇటీవల తీర్పు ఇచ్చారు. నెల్లూరు జిల్లా సర్వేపల్లి క్రాస్రోడ్ ప్రాంతానికి చెందిన షేక్ షబానా, భర్త ముల్లా సుహేల్ మధ్య విభేదాలు తలెత్తాయి. 2022 నుంచి షబానా తన మైనర్ కుమార్తెతో కలిసి భర్తకు దూరంగా ఉంటున్నారు. ఆమె దాఖలు చేసిన వరకట్న వేధింపులు, గృహహింస కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఈ క్రమంలో షబానా తన కుమార్తె పాస్ పోర్ట్ కోసం 2025 ఆగస్టులో విజయవాడ ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. తాను ఒంటరి తల్లినని పేర్కొంటూ అవసరమైన డిక్లరేషన్లు సమర్పించారు. అయితే భర్త నుంచి విడాకుల పత్రాలు లేదా జ్యుడీషియల్ సెపరేషన్ లో ఉన్నట్లు కోర్టు ఉత్తర్వులు తీసుకురావాలంటూ పాస్ పోర్ట్ అధికారులు ఆమె దరఖాస్తును హోల్డ్‌లో పెట్టారు. దీంతో షబానా హైకోర్టును ఆశ్రయించారు. ●

ఎలాస్టిక్ బ్యాండ్ థియరీ

రిలేషన్‌షిప్‌లో అప్పటివరకు అంతా బాగుంటుంది. ఇద్దరి నుంచి ఎలాంటి సమస్యలూ ఉండవు. కానీ హఠాత్తుగా ఒకరు దూరం జరుగుతుంటారు. తమ స్పేస్ ఏంటో ఆలోచించుకుంటూ ఉంటారు. కొన్నాళ్లపాటు ముభావంగా ఉంటున్నట్టు కనిపిస్తారు. కొంతకాలానికి మళ్లీ రెట్టింపు వేగంతో తమ ప్రియమైన వారికి చేరువ అవుతారు. దీన్నే ఎలాస్టిక్ బ్యాండ్ థియరీ అంటున్నారు. రబ్బర్ బ్యాండ్ ఎంత దూరం లాగితే అంత దగ్గరకి వస్తుంది కదా! ప్రేమించిన వారు కూడా ఇంతే అనేది ఈ సిద్ధాంతం. అయితే ఇలా ఎందుకు జరుగుతుంది అనే దానికి కొన్ని కారణాలున్నాయి.

బంధం కొనసాగుతూ ఉన్నప్పుడు కొన్నిసార్లు ఎక్కడికక్కడ స్ట్రక్ అయిన ఫీలింగ్ వస్తుందట. ఏం చేస్తున్నాం, ఎలా చేస్తున్నాం, ఎందుకు చేస్తున్నాం అనే ఆలోచనలతో బుర్ర వేడెక్కుతుందట. ఇలాంటి సమయాల్లోనే వ్యక్తులు తమను తాము ఆ రిలేషన్ నుంచి వెనక్కి లాక్కుంటూ ఉంటారు. కొంత సమయం ఏకాంతంగా గడిపాక, ఆలోచించాక.. తమ ప్రేమను తిరిగి చూపించడానికి సిద్ధమవుతారు. వెనక్కి మళ్లుతున్నప్పుడు అవతలి వారు ఏం చేయాలి? అంటే...మనం ప్రేమించిన వారు కొంత స్పేస్ కోరుకుంటున్నప్పుడు.. ఆ బౌండరీని గౌరవించి కొన్నాళ్లు కామ్ గా ఉండటం మంచిదని నిపుణులు అంటున్నారు. అలా అని మనం కంగారు పడాల్సిన పనిలేదు, ఆలోచనల్లో సతమతం కావాల్సిన అవసరం అంతకంటే లేదు. ఆ సమయాన్ని మన వ్యక్తిగత ఎదుగుదల కోసం కేటాయించాలి. కెరియర్ మీద ఫోకస్ పెట్టడం, జిమ్ లో చేరడం, కొత్త హాబీలను అలవాటు చేసుకోవడం ద్వారా మనపై మనం దృష్టిసారించాలి. ఎందుకంటే నిజమైన ప్రేమ మనల్ని ఎన్నటికీ వీడిపోదు.. పరిస్థితులు ఎంత దూరం లాగినా సరే. ●

వివాహ సంబంధాల కోసం www.kaakateeya.comను క్లిక్ చేయండి | పాత సంచికల కోసం www.kammavaibhavam.inను క్లిక్ చేయండి

విజయ్‌కాంత్ ఆశయాల బాటలో...

డీఎండీకే "సైలెంట్ వారియర్"

ఎల్.కె. సుధీష్

సినీ రంగంలో బ్లాక్‌బస్టర్ ప్రొడ్యూసర్, రాజకీయాల్లో చురుకైన వ్యూహకర్త, జాతీయ నేతలతో సత్సంబంధాలు నడపగల చాణక్యం, సిద్ధాంతాలు వేరైనా శత్రువులను సైతం గౌరవించే సంస్కారం, ఒడిదొడుకులు ఎదురైనా వెనకడుగు వేయని నైజం, అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించనితత్వం... ఇవీ ఆయన ఆభరణాలు. రెండు దశాబ్దాలుగా ద్రావిడ రాజకీయాల్లో ఎవరూ ఊహించని పొలిటికల్ స్క్రీన్ ప్లేలు రాస్తూ, పదునైన వ్యూహాలతో చక్రం తిప్పుతున్నారు. డీఎండీకే (DMDK) రథసారథిగా.. అటు నరేంద్ర మోదీ నుంచి ఇటు తమిళనాట ఉద్ధండులైన స్టాలిన్, పళనిస్వామి, విజయ్ వరకు అందరి మన్ననలు పొందిన అరుదైన లీడర్. సిద్ధాంతాలు వేరైనా తోటి రాజకీయ నాయకులతో ఆయన నడుచుకునే తీరు.. ఎవరినైనా మెప్పిస్తుంది. కొందరు నాయకులు పదవుల్లో ఉన్నప్పుడు మాత్రమే కనిపిస్తే.. ఆయన మాత్రం ఎప్పుడూ ప్రజలకు చేరువగా ఉంటారు. ఒడిదొడుకులు, ఓటములు ఎన్ని పలకరించినా... వెరవక, అనుకున్న లక్ష్యాన్ని సాధించే వరకు ముందుకే సాగుతున్నారు. రాజకీయం అంటే కేవలం మైకుల ముందు ప్రసంగాలు దంచడం కాదు... జనాల్లో సంచలనం సృష్టించే అసలైన వ్యూహాన్ని తెరవెనుక ఉండి నడపడం అని నిరూపించారు. 'కెప్టెన్' విజయ్‌కాంత్ గారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ.. పార్టీ శ్రేణులకు కొండంత అండగా నిలుస్తున్నారు. ఆయన ఎవరో కాదు 'కెప్టెన్' రైట్ హ్యాండ్, డీఎండీకే (DMDK) రథసారథి, తెరవెనుక చక్రం తిప్పే 'సైలెంట్ వారియర్', పార్లమెంట్ సభ్యుడు **శ్రీ ఎల్.కె. సుధీష్ గారు. కమ్మవైభవం** ఆయన్ని పలకరించగా.. తన రాజకీయ, కుటుంబ జీవితంతో పాటు మనసులోని భావాలను పంచుకున్నారు.



మధ్యతరగతి కుటుంబంలో జననం:

తమిళనాడు వేలూరు జిల్లాలోని గుడియాతం ఎల్.కె. సుధీష్ గారి సొంతూరు. తండ్రి ఎల్. కన్నయ్య నాయుడు. అంబూర్‌లోని ప్రభుత్వ చక్కెర కర్మాగారంలో జనరల్ మేనేజర్‌గా పనిచేశారు. తల్లి శ్రీమతి హంసవేణి. ఒక సాధారణ మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన సుధీష్ గారు ఉన్నత విలువలతో ఎదిగారు. చిన్నప్పటి నుంచి తోటి వారితో ఆయన మర్యాదగా నడుకునే వారు. ఆ తీరే ఆయన్ను సమున్నతంగా నిలిపింది.



అంబూరులోనే చదువులు:

తండ్రి పనిచేసే అంబూరు కోపరేటివ్ షుగర్ మిల్లులో ప్రాథమిక విద్య నుంచి.. ప్లస్ 2 వరకు సుధీష్ గారు చదువుకున్నారు. ఆ తర్వాత 1986లో తండ్రితో కలిసి చెన్నైకి వచ్చేశారు. అక్కడ ప్రఖ్యాత పచ్చయప్పాస్ ఆర్ట్స్ కాలేజీలో బీఏ పూర్తి చేశారు. ఈ కళాశాలలో ఎంతో మంది తెలుగు వాళ్లు ఆయనకు పరిచయమయ్యారు. విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, కడప, రాజంపేట ఇలా.. ఏపీకి చెందిన ఎంతో మందితో మంచి అనుబంధం ఏర్పడింది. 1989లో కాలేజీలో స్టూడెంట్ లీడర్ ఎన్నిక జరిగింది. అందులో సుధీష్ గారు పోటీ చేసి గెలుపొందారు. ఆ సంవత్సరమే ఆయన చదువు కూడా పూర్తి అయ్యింది. అదే ఆయన రాజకీయాల్లోకి వచ్చేందుకు బీజం పడింది.

కుటుంబంలో అందరికంటే చిన్నవాడు:

సుధీష్ గారి తండ్రికి ముగ్గురు పిల్లలు. అందులో సుధీష్ చిన్నవాడు. పెద్దక్క రాధ. చిన్నక్క ప్రేమలత. ప్లస్ టూ వరకు అందరూ అంబూరులోనే చదువుకున్నారు. పెద్దక్క రాధను కడలూరుకు చెందిన వ్యాపార వేత్త రామచంద్రన్‌కు ఇచ్చి వివాహం చేశారు. పాండిచ్చేరిలో, చెన్నైలో వీరికి వెంకటేశ్వర మెడికల్ కాలేజీలు ఉన్నాయి. రెండో అక్క ప్రేమలత. తమిళ సినీ పరిశ్రమలో, రాజకీయాల్లో అత్యంత ప్రజాదరణ పొందిన డీఎండీకే పార్టీ వ్యవస్థాపకుడు, కెప్టెన్ విజయ్‌కాంత్ గారికి ఇచ్చి 1990లో వివాహం చేశారు.

సినీ రంగం నుంచి ప్రజా క్షేత్రంలోకి :

చదువు పూర్తైన తర్వాత సుధీష్ తన పెద్దబావ దగ్గర పనిచేశారు. తర్వాత సినిమా రంగంలోకి ప్రవేశించారు. ప్రొడ్యూసర్‌గా ఎన్నో సినిమాలు నిర్మించారు. బ్లాక్‌బస్టర్ ప్రొడ్యూసర్‌గా ఎదిగారు. 2000 సంవత్సరంలో విజయ్‌కాంత్ గారి కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిన 'వల్లరసు' చిత్రాన్ని నిర్మించారు. ఆ తర్వాత 'అరసంగం' వంటి భారీ యాక్షన్ చిత్రాలకు నిర్మాతగా వ్యవహరించారు. తమిళ అగ్ర హీరోలతో ఆయనకు సాన్నిహిత్యం ఉంది. సినిమా నిర్మాణంలో ఆయన చూపిన ప్రణాళికాబద్ధమైన విధానం, మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు అయన్ను విజయవంతమైన ప్రొడ్యూసర్‌గా నిలిపాయి.

2005లో రాజకీయ ప్రవేశం:

2005లో కెప్టెన్ విజయకాంత్ DMDK పార్టీ పెట్టారు. అప్పటి నుంచి ఆయనతో కలిసి సుధీష్ అడుగులు వేశారు. తెరవెనుక వ్యూహకర్తగా వ్యవహరించారు. పార్టీలో యువ రక్తాన్ని నింపడం, సాంకేతికతను ఉపయోగించుకుని ప్రజల్లోకి పార్టీ సిద్ధాంతాలను తీసుకెళ్లడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. DMDK యువజన విభాగానికి సుదీర్ఘ కాలం నాయకత్వం వహించారు. దాదాపు 15 ఏళ్ల పాటు తమిళనాడు యూత్ వింగ్ సెక్రెటరీగా పనిచేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది యువకులను ప్రజాసేవ వైపు నడిపించారు.

విజయకాంత్‌కు నీడలా:

విజయ్‌కాంత్ గారికి అత్యంత నమ్మకస్తుడిగా, పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, విజయ శిఖరాలను అధిరోహించినప్పుడు ఆయన వెన్నంటే ఉన్నారు. తమిళనాడు రాజకీయాల్లో కీలకమైన ఎన్నికల కూటముల చర్చలలో సుధీష్ గారు అత్యంత చాకచక్యంగా వ్యవహరించి, పార్టీకి గౌరవప్రదమైన స్థానాన్ని కల్పించారు. విజయకాంత్ మరణం తర్వాత DMDK పార్టీ వ్యవహారాలన్నీ అక్క ప్రేమలత పాటు సుధీష్‌గారు చూసుకుంటున్నారు. ప్రస్తుతం ప్రేమలత గారు పార్టీ జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆమె ఎమ్మెల్యేగా గెలిచారు.

అగ్రనేతలతో ఆత్మీయ బంధాలు:

తమిళనాడు రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీల పాత్ర ఎంత కీలకమో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. DMDK పార్టీ తరపున ఒక దౌత్యవేత్తలా, వ్యూహకర్తలా వ్యవహరించిన ఎల్.కె. సుధీష్ గారికి రాష్ట్ర, జాతీయ స్థాయి అగ్రనేతలతో అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. జాతీయ రాజకీయాల్లో DMDK పార్టీ NDAకూటమిలో భాగస్వామిగా ఉన్న సమయంలో సుధీష్ గారు దిల్లీ స్థాయిలో కీలక పాత్ర పోషించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారితో ఎల్.కె. సుధీష్ గారికి మంచి గౌరవప్రదమైన

అనుబంధం ఉంది. తమిళనాడు పర్యటనలకు మోదీ గారు వచ్చినప్పుడు, 'కెప్టెన్' విజయ్‌కాంత్ గారిని పరామర్శించినప్పుడు సుధీష్ గారు ముందుండి సమన్వయం చేసుకున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ నాయకులతో రాష్ట్ర ప్రయోజనాల గురించి, సీట్ల సర్దుబాటు గురించి చర్చలు జరపడంలో సుధీష్ గారు ఎంతో చాకచక్యంగా వ్యవహరించారు.

స్వరాష్ట్రంలో మంచి పేరు:

తమిళనాడులో AIADMK (అన్నాడీఎంకే) పార్టీతో DMDK కూటమి ఏర్పాటు చేసిన ప్రతిసారీ ఆ చర్చల వెనుక సుధీష్ గారి హస్తం ఉండేది. మాజీ ముఖ్యమంత్రులైన పళనిస్వామి, పన్నీర్ సెల్వంతోనూ సుధీష్ గారికి వ్యక్తిగతంగా ఆత్మీయ సంబంధాలు ఉన్నాయి. రాజకీయంగా విమర్శలు-ప్రతివిమర్శలు ఉన్నప్పటికీ, వ్యక్తిగత బంధాలకు ఆయన ఇచ్చే ప్రాధాన్యతను ప్రత్యర్థి పార్టీల నాయకులు సైతం గౌరవిస్తారు.

సిద్ధాంతాలు వేరైనా స్నేహ బంధం:

రాజకీయాల్లో శత్రుత్వాన్ని పక్కనపెట్టి, అందరినీ కలుపుకుపోయే అరుదైన సంస్కారమే సుధీష్ గారిని ప్రత్యేకంగా నిలిపింది. తమిళనాడు DMK నాయకులతో సిద్ధాంతపరంగా విభేదించినా.. వ్యక్తిగత అనుబంధాన్ని సుధీష్ గారు ఎప్పుడూ కొనసాగిస్తూనే వచ్చారు. మాజీ ముఖ్యమంత్రి ఎమ్.కె. స్టాలిన్‌తో, యువ నాయకుడు ఉదయనిధి స్టాలిన్‌తో సత్సంబంధాలే ఉన్నాయి. కెప్టెన్ విజయ్‌కాంత్ గారి అంత్యక్రియల సమయంలో ప్రభుత్వ గౌరవ మర్యాదల విషయంలో డీఎంకే ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవడంలో సుధీష్ గారి పరిణితి ఏంటో నిరూపితమైంది.

"రాజకీయాల్లో శత్రుత్వం సిద్ధాంతాల వరకే ఉండాలి కానీ, వ్యక్తుల మధ్య కాదు అని నిరూపించిన నాయకులు సీఎం స్టాలిన్ గారు. 'కెప్టెన్' విజయ్‌కాంత్ గారి ఆశయాలకు ఆయన ఇచ్చిన గౌరవం, మాపై ఉంచిన నమ్మకం ఎన్నటికీ మరువలేనిది. తమిళనాడు సర్వతోముఖాభివృద్ధి కోసం కలిసి పనిచేయడమే మా లక్ష్యం."

– ఎల్.కె. సుధీష్

చంద్రబాబుతో దోస్తీ:

రాజకీయాల్లో వ్యూహ చతురత, సుదీర్ఘ అనుభవం ఉన్న నాయకులను గౌరవించడంలో ఎల్.కె. సుధీష్ గారు ఎప్పుడూ ముందే ఉంటారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, చాణక్యుడిగా పేరుగాంచిన నారా చంద్రబాబు నాయుడు గారితో సుధీష్ గారికి ప్రత్యేకమైన అనుబంధం ఉంది. దివంగత నేత 'కెప్టెన్' విజయ్‌కాంత్ గారు చురుగ్గా ఉన్న కాలం నుంచే చంద్రబాబు గారితో అత్యంత ఆత్మీయ సంబంధాలు ఉండేవి. జాతీయ రాజకీయాల్లో, ముఖ్యంగా NDA (నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్) కూటమి వేదికలపై విజయ్‌కాంత్, చంద్రబాబు నాయుడు గారు కలిసి పనిచేశారు. ఆ సమయంలో విజయ్‌కాంత్ గారికి నీడలా ఉంటూ, చర్చలన్నింటినీ సమన్వయం చేసిన సుధీష్ గారి పనితీరును చంద్రబాబు నాయుడు గారు అభినందించారు. 'కెప్టెన్' విజయ్‌కాంత్ గారు స్వర్గస్థులైనప్పుడు చంద్రబాబు నాయుడు గారు స్వయంగా వచ్చి పరామర్శించిన తీరు.. వీరి మధ్య ఉన్న బలమైన నైతిక బంధాన్ని చాటిచెప్పింది.

సుధీష్ 'అన్న' రాజకీయం:

సుధీష్ గారి అసలైన బలం గ్రామ స్థాయిలోని పార్టీ కార్యకర్తలే. డీఎండీకే ఓటు బ్యాంకు ఎక్కువ గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంది. జిల్లా స్థాయి నాయకులను, సాధారణ కార్యకర్తలను ఆయన పేరుపేరునా పిలుస్తూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామి అవుతుంటారు. పార్టీ శ్రేణులంతా ఆయన్ను ఆప్యాయంగా సుధీష్ "అన్న" అని పిలుచుకుంటారు. డీఎండీకేను ముఖ్యంగా యువత, నిరుద్యోగులు, పేద ప్రజలకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే స్థాపించామని సుధీష్ చెబుతూ ఉంటారు.

పార్టీలో యువతకే అందలం:

డీఎండీకే పార్టీలో యువతకు మొదటి నుంచి పెద్దపీటే వేశారు. దాదాపు పార్టీ ఐదు ఎన్నికల్లో పోటీ చేస్తే..అందులో యువతకే ఎక్కువ సీట్లు ఇచ్చారు. 2011లో 44 నియోజకవర్గాల్లో పోటీ చేస్తే.. దాదాపు

30 స్థానాల్లో యువతకే సీట్లు ఇచ్చారు. అంటే దాదాపు ఆరవై శాతానికి పైగా యువతకే పార్టీ సీట్లు దక్కాయి. ఇప్పటికీ పార్టీలో ఎక్కువ యువ రక్తమే కనిపిస్తుంది.

ఓటములను ఎదిరించి విజయం:

2006లో గుడియాతం నియోజకవర్గంలో డీఎండీకే తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా సుధీష్ పోటీ చేశారు. తొలిసారి పరాజయమే పలకరించింది. దాదాపు 32 వేల ఓట్లతో ఓడిపోయారు. 2009లో కల్లకురిచి నియోజకవర్గంలో ఎంపీగా పోటీ చేశారు. ఎలాంటి పొత్తులు లేకుండా సింగిల్‌గానే బరిలోకి దిగారు. కానీ అప్పుడూ ఓటమే ఎదురైంది. 2011లో ఏడీఎంకే తో పొత్తుపెట్టుకున్నారు. ఆసమయంలో డీఎండీకే ప్రతిపక్షపార్టీ లీడర్‌గా విజయకాంత్ గారు ఉన్నారు. అప్పుడు పోటీ చెయ్యలేదు. డీఎండీకేలో యూత్‌వింగ్ లీడర్‌గానే కొనసాగారు. కానీ పార్టీకి సంబంధించిన ప్రచార బాధ్యతలన్నీ సుధీష్ చూసేవారు. 2014లో ఎన్‌డీఏతో పొత్తు పెట్టుకున్నారు. అప్పుడు శేలంలో పోటీ చేసి ఓడిపోయారు. 2019లో ఎన్‌డీఏ, డీఎండీకే, ఏడీఎంకే మూడు పార్టీలు కలిసి పోటీ చేశాయి. అప్పుడూ నిరాశే ఎదురైంది. 2024 ఎన్నికల్లో పోటీ చెయ్యలేదు. తర్వాత ఎన్‌డీఏ నుంచి బయటకు వచ్చారు. ఇప్పుడు డీఎంకేతో పొత్తులో ఉన్నారు. 2026లో రాజ్యసభకు ఎంపికయ్యారు.

ప్రజా సమస్యలపై గళం:

ప్రాంతీయ సమస్యలపై పోరాటంలో ఎప్పుడూ ముందుండే సుధీష్.. తమ వేలూరు జిల్లాలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నానని తెలిపారు. వేలూరు జిల్లాలోని 3 నియోజకవర్గాల్లో తోలు పరిశ్రమ విస్తరించి ఉందన్నారు. మిగిలిన ప్రాంతాల్లో మామిడి, కొబ్బరి పంటలు ఎక్కువగా పండిస్తారని... వ్యవసాయానికి ప్రసిద్ధని చెప్పారు. కోళ్ల పరిశ్రమలు ఎక్కువగానే ఉన్నాయన్నారు. రైతులు వ్యవసాయం భారమై చాలా ఇబ్బందులు పడుతున్నారని... వారి తరఫున పార్లమెంట్‌లో గళం వినిపిస్తానని సుధీష్ గారు చెప్పారు. వారికి మేలు జరిగేలా చూడడమే తన ఉద్దేశమన్నారు.

"చంద్రబాబు నాయుడు గారు ప్రాంతీయ పార్టీల ఆత్మగౌరవానికి ప్రతీక. దక్షిణాది రాజకీయాల్లో ఆయనొక చాణక్యుడు. ఆయనతో ఉన్న అనుబంధం కేవలం రాజకీయాలకే పరిమితం కాదు, అది కుటుంబాల మధ్య ఉన్న పరస్పర గౌరవం, ఆత్మీయతకు నిదర్శనం."

-ఎల్.కె. సుధీష్

మత్స్యకారులకు అండగా:

తమిళనాడుకు శ్రీలంకతో బోర్డర్ ఉండడం వల్ల చాలా సమస్యలు ఎదురవుతున్నాయని సుధీష్ చెప్పారు. చాలా మంది చేపల వేటే జీవనాధారంగా బతుకుతుంటారని... సముద్రంలో వేటకు వెళ్లినప్పుడు వారిని లంక సైన్యం అరెస్టు చేస్తోందన్నారు. ఇది ప్రధాన సమస్య అని... వారి తరఫున పెద్దల సభలో గళం వినిపిస్తానన్నారు. అంతే కాదు.. ఎంతో మంది ఉద్యోగాలు దొరక్క.... UAEలో పనిచేసేందుకు వెళ్లి అక్కడ చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆంధ్ర, కేరళ, తమిళనాడు, కర్ణాటక ఇలా చాలా రాష్ట్రాల ప్రజలు అక్కడ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. వారికి సపోర్టుగా నిలవాలనేది తన ఉద్దేశమన్నారు. ప్రవాసులకు సంబంధించిన అంశం... విదేశాంగశాఖ పరిధిలో ఉంటుందని. ఎప్పటికప్పుడు వారి సమస్యలను పార్లమెంట్ దృష్టికి తీసుకెళ్లి... అవి పరిష్కారమయ్యేలా చూస్తానన్నారు.

ప్రగతి ప్రాజెక్టుల కోసం కృషి:

తమిళనాడుకు రోడ్లు, రైళ్లు, ప్రాజెక్టులు ఇలా కేంద్రం నుంచి రావల్సినవన్నీ సాధించేలా ప్రయత్నాలన్నీ కొనసాగిస్తానని సుధీష్ చెప్పారు. ముఖ్యంగా తమ ప్రాంతానికి మెడికల్ కాలేజీలతో పాటు గుడియాతం, వాణంబాడి, ఆంబూరు ప్రాంతానికి రైలు మార్గం తేవడం తన ముందున్న కర్తవ్యమన్నారు. తమ ప్రాంతంలో ఎంతో మంది పేదలున్నారని..వారి జీవన ప్రమాణాలు మెరుగుపడే ప్రయత్నాలను కొనసాగిస్తానని తెలిపారు.

సినీ పరిశ్రమకు అండగా:

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను.. సినిమా రంగానికి చెందిన వారు ఎంతో ప్రభావితం చేశారని సుధీష్ అన్నారు. ఎందరో మహానుభావులు పార్టీలు పెట్టి అధికారంలోకి వచ్చారని.. జన రంజకంగా పాలించారని చెప్పారు. రాజకీయాలకు– సినిమాలకు విడదీయలేని సంబంధం ఉందన్న సుధీష్... తాను నిర్మాతగా దాదాపు 10 సినిమాలను నిర్మించినట్లు చెప్పారు. ఇప్పుడు సినిమా రంగం చాలా సమస్యలు ఎదుర్కొంటోందన్నారు. పైరసీతో పాటు ఓటీటీల వల్ల సినీ కార్మికుల జీవితాలు ప్రభావితం అవుతున్నాయని చెప్పారు. వాటిని అధిగమించేందుకు తమ దగ్గర వ్యూహం ఉందని.. పార్లమెంట్‌లో సినీ కార్మికులకు అండగా గళం వినిపిస్తానని చెప్పారు.

విజయకాంత్ గారి పేరిట అన్నదానం:

డీఎండీకే పార్టీ కార్యాలయంలో విజయకాంత్ గారి పేరుతో అన్నదానం ట్రస్ట్ పెట్టాం. రెండేళ్లుగా నడుపుతున్నాం. ఆకలితో వచ్చిన వారికి అన్నం పెట్టాలన్నదే మా అభిమతం. విజయకాంత్ గారి స్మారక ప్రాంతంలో ప్రతి రోజూ అన్నదానం చేస్తాం. సోమవారం నుంచి శనివారం వరకు రోజుకు 3 వేల మందికి పైగా అన్నదానం జరుగుతుంది. ఆదివారం దాదాపు 5 వేల మందికి జరుగుతుంది. ఇక పండుగల సమయంలో ఆ సంఖ్య మరింత పెరుగుతుంది. న్యూ ఇయర్, క్రిస్మస్, పొంగల్.. ఇలా ప్రతి ఒక్క పండుగ రోజూ పేదలకు మరింతగా అన్నదానం చేస్తాం. విజయకాంత్ గారి పుట్టినరోజు, చనిపోయిన రోజు కూడా సేవా కార్యక్రమాలు నడుస్తాయి. దాదాపు ఆ రెండు రోజుల్లో 15 వేల మందికి పైగా అన్నదానం జరుగుతుందని సుధీష్ తెలిపారు.

"పదవులు బాధ్యతను పెంచుతాయే తప్ప, అహాన్ని కాదు. కెప్టెన్ విజయ్‌కాంత్ గారు నేర్పిన నిస్వార్థ ప్రజాసేవ, క్రమశిక్షణే నా ఊపిరి. ప్రజల ముఖాల్లో ఆనందాన్ని చూడటమే నా రాజకీయ లక్ష్యం."

-ఎల్.కె. సుధీష్

పార్లమెంట్ సభ్యుడిగా (MP) ప్రస్థానం:

2026 మార్చి నెల ఎల్.కె. సుధీష్ గారి రాజకీయ జీవితంలోనే కాకుండా, DMDK పార్టీ చరిత్రలోనే సువర్ణాక్షరాలతో లిఖించదగిన ఘట్టం. డీఎంకే కూటమి మద్దతుతో సుధీష్ గారు రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2009 నుంచి పార్టీ కలలుగంటున్న రాజ్యసభ స్థానాన్ని కైవసం చేసుకుని, దిల్లీ పెద్దల సభలో DMDKతరఫున అడుగుపెట్టిన 'మొదటి నాయకుడిగా' సుధీష్ రికార్డు సృష్టించారు.

పేదలకు పెన్నిధిగా :

కెప్టెన్ విజయకాంత్ బాటలోనే సేవా కార్యక్రమాలు చేస్తున్నాం. వికలాంగులకు ట్రై సైకిల్స్ పంపిణీ, పేద రైతులకు మొక్కలు ఇస్తున్నాం. ఫ్రీ మెడికల్ క్యాంపులు పెడుతున్నాం. పేద పిల్లలకు ఉచిత విద్యతో పాటు కంప్యూటర్ సెంటర్ నెలకొల్పాం. ముఖ్యంగా చదువుల్లో బాగా చురుకుగా ఉండే పిల్లలకు స్కూల్, మెడికల్ కళాశాలల్లో సీట్లు ఇప్పిస్తున్నా. వాళ్లు చదువుకునేందుకు ఫీజులు సైతం కడుతున్నాం. పుస్తకాలు పంపిణీ చేస్తాం. వైద్య పరంగానూ సాయం చేస్తున్నాం. రోడ్లపై ఉండే వారికి టిఫిన్ సెంటర్లు, కూరగాయలు అమ్ముకునేందుకు తోపుడు బండ్ల వంటివి

"రాజకీయాల్లో ఎంతో బిజీగా ఉండే ఎల్.కె. సుధీష్, వ్యక్తిగత జీవితంలో ఒక బాధ్యతాయుతమైన తండ్రి. చెన్నై నమీవంలోని పొన్నేరికి చెందిన చెంచునాయుడు, లైలమ్మ దంపతుల కుమార్తె అయిన ఎస్. పూర్ణజ్యోతిని సుధీష్ గారు వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. పెద్దమ్మాయి డాక్టర్ జాను శ్రీ సుధీష్.. గైనకాలజీ పూర్తి చేసింది. ప్రస్తుతం శ్రీ రామచంద్ర ఆసుపత్రిలో వైద్యురాలిగా పనిచేస్తోంది. రెండో కుమార్తె డాక్టర్ కీర్తనా సుధీష్. శ్రీ రామచంద్ర మెడికల్ కాలేజీలో పీజీ చేస్తోంది. ఇద్దరు కుమార్తెలు ఎంతో క్రమశిక్షణతో, ఉన్నతమైన సంస్కారంతో ఎదుగుతున్నారు. రాజకీయ ఆర్భాటాలకు దూరంగా, చదువుల్లో రాణిస్తున్న కుమార్తెలు సుధీష్ గారికి నిజమైన బలం, సంతోషం."

ఇస్తున్నాం. ప్రతి సంవత్సరం ఎంతో మందికి చేయూతనిస్తాం. సేవ అని చెప్పడం కాదు కానీ అది మా బాధ్యతని సుధీష్ అన్నారు.

వైఫల్యాలకు ఎదురొడ్డి నిలిచి:

వైఫల్యాలు ఎదురైనా వెరవక మన పని మనం చేసుకుంటూ పోతే..విజయం దానంతట అదే వస్తుంది. కష్టాలు ఎదురైనప్పుడే ఇంకా బలంగా ఉండాలి. సమస్యలపై పోరాడాలి. అప్పుడే కదా మనం అంటే ఏంటో తెలుస్తుంది. వైఫల్యాలు, నష్టాలు ప్రతి ఒక్కరికీ ఉంటాయి. కానీ వాటిని ఎదుర్కొంటేనే కదా మనకి గుర్తింపు. నా రాజకీయ జీవితంలో చాలా సార్లు ఓటములే పలకరించాయి. కానీ నేను ఎప్పుడూ నిరాశపడలేదు. ప్రయత్నిస్తూనే ముందుకు సాగా. ఇప్పుడు రాజ్యసభ ఎంపీనయ్యా. విజయం సాధించినప్పుడు కళ్లు నెత్తికెక్కినట్లు ప్రవర్తించకూడదు. మనం స్థిరంగా, ఫోకస్‌గా ఉంటే ఎలాంటివైనా సాధించొచ్చంటారు సుధీష్.

దిల్లీ రాజకీయం అందుకే చేస్తున్నా:

విజయకాంత్ గారు.. తనతో ఎప్పుడూ ఒక మాట చెప్పేవారని.. నువ్వు దిల్లీ పాలిటిక్స్ చూడాలి. నేను లోకల్ పాలిటిక్స్ (తమిళనాడు) చూస్తాను అనేవారని సుధీష్ తెలిపారు. విజయకాంత్ మాటలను తూచా తప్పకుండా పాటించే తాను ఇకపై దిల్లీలో కీలక పాత్ర పోషిస్తానన్నారు. నెక్స్ట్ టైం డీఎండీకే పార్టీ ఇంకా ఎక్కువ ఎంపీ సీట్లు సాధించేలా ప్రయత్నాలు కొనసాగిస్తానన్నారు. దానికి సంబంధించిన కార్యాచరణతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఎంపీగా బాగా పనిచేసి ప్రజల మన్ననలు పొందడమే తన ముందున్న కర్తవ్యమని అన్నారు.

"రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనే మాటను బలంగా నమ్మే సుధీష్.. ఏనాడూ రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకు దిగలేదు. ప్రత్యర్థులను సైతం గౌరవించే ఆయన సంస్కారమే నేడు అన్ని పార్టీల అగ్రనేతలతో ఆయనకు మంచి అనుబంధాన్ని తెచ్చిపెట్టింది." ఒక పారిశ్రామికవేత్తగా, నిర్మాతగా, వ్యూహకర్తగా, పార్లమెంట్ సభ్యుడిగా సుధీష్ గారి ప్రయాణం ఓ అద్భుతం. కెప్టెన్ విజయకాంత్ ఆశయాల వారసత్వాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్తున్న ఎల్.కె. సుధీష్ గారు.. తమిళనాడు రాజకీయ యవనికపై ఒక ధ్రువతారగా వెలుగుతున్నారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో మరిన్ని ప్రజాహిత కార్యక్రమాలు జరగాలని, ఆయన రాజకీయ ప్రస్థానం నిరంతరం దిగ్విజయంగా సాగాలని కమ్మవైభవం మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తోంది. KV

అందరి శ్రేయోభిలాషి

మండవ మురళీకృష్ణ

సమాజం మనకు ఏమి ఇచ్చింది అని కాకుండా... తిరిగి మనం ఏమి ఇవ్వాలి అనే ఆలోచన చాలా తక్కువ మంది చేస్తారు. కేవలం తమ బాగు కోసమే కాకుండా అందరూ బాగుండాలని తపిస్తారు. ఆయన కూడా ఆ కోవకే చెందుతారు. సమాజం కోసం ఎక్కువ ఆలోచన చేస్తారు. అందరూ సంతోషంగా, ఆనందంగా ఉండాలని తపిస్తుంటారు. మనిషి అంటేనే సంఘజీవి అని... తోటి మనిషికి ఆపద వస్తే చూస్తూ ఉండిపోకూడదనేది ఆయన ఉద్దేశం. అందుకే మన వంతుగా ఏం చేయగలం... పడిపోయిన వ్యక్తిని తిరిగి ఎలా నిలబెట్టగలం అనే ఆలోచనలు ఆయన్ని ఊరకనే ఉండనీయవు. సాటి వారికి నేను నా వంతుగా ఎలా ఉపయోగపడగలను...? ఏం చేస్తే ఆపదలో ఉన్న తోటి వారి కళ్లలో ఆనందాన్ని చూడగలం..? పేదరికంలో ఉన్న వారికి చేయి అందించేందుకు ఎలాంటి ముందడుగు వేయాలి..? ఇలాంటి ప్రశ్నలే ఆయనలో నిత్యం ఉదయిస్తూ ఉంటాయి. వాటికి సమాధానాలను వెతుకుతూ క్షణం కూడా తీరక లేకుండా ఆయన పయనం సాగిస్తూ ఉంటారు. అందుకే ఆయన ప్రస్థానం.. ఉద్యోగం, వ్యాపారం నుంచి మానవత వైపు నడిచింది. పది మందిలో మానవత్వం వెల్లివిరిసేలా ఆయన తన సేవా దృక్పథం ద్వారా స్ఫూర్తిని నింపారు. కొండలనైనా పిండి చేయగల యువతకు విద్య అనే అస్త్రాన్ని అందిస్తే.... వాళ్లు అద్భుతాలు సృష్టించగలరని ఆయన బలంగా నమ్మారు. అందుకోసమే ఆయన ఒక శక్తిగా మారారు. కమ్మవారినందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. నవ్యాంధ్రలో కమ్మ వారి బాగు కోసం తపించే అతి కొద్దిమందిలో ఆయన ముందు వరుసలో ఉంటూ.. సరికొత్త వెలుగురేఖగా మారారు. కమ్మవారి సేవా సమాఖ్య ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. ముఖ్యంగా యువతకు చేయూతనందిస్తూ.... వారిని విజ్ఞాన జ్యోతులుగా నిలుపుతున్నారు. యువజనుల్లో తరగని స్ఫూర్తిని రగిలిస్తూ... సాధించాలనే తపనను నింపుతున్నారు. కమ్మ వారి పట్టుదల ఎలాంటిదో, తలచుకుంటే ఏం సాధించగలరో చెబుతూ యువతను కర్యోన్ముఖులను చేస్తున్నారు. విజయంతమైన వ్యాపారవేత్తగా కన్నా సంఘ సేవకుడిగానే పది మందిలో చెరగని ముద్రవేసుకున్న ఆ వ్యక్తే.. మండవ మురళీకృష్ణ. కమ్మవారిని ఐక్యం చేస్తూ, పేద వారికి నేనున్నానని భరోసా ఇస్తున్న ఆ మార్గదర్శిని.... కమ్మ వైభవం పలకరించింది. ఈ సందర్భంగా తన ప్రస్థానాన్ని ముండవ మురళీకృష్ణ గారు ఉత్సాహంగా ఆవిష్కరించారు. ఆ విశేషాలెంటో ఆయన మాటల్లోనే తెలుసుకుందాం.. రండి.

చిన్నప్పటి నుంచి కూడా తెలుగుదేశం అంటే అభిమానం. తెలుగు యువత విభాగంలోనూ పనిచేశాను. ఆ కారణంగా కొంచెం చదువు అదుపుతప్పింది. ఆ తర్వాత కూడా ప్రతి ఎన్నికల్లో కూడా అభ్యర్థితో సంబంధం లేకుండా తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం ప్రకాశం జిల్లాలో పనిచేశాను. గత వైసీపీ ప్రభుత్వానికి బయపడి ఎవరికి వాళ్లు ఇళ్లలోనే ఉండిపోతున్న సమయంలో ధైర్యంగా బయటకి వచ్చి ఎదిరించే ప్రయత్నం నేను చేశాను. ప్రకాశం జిల్లాలో నా చర్య ఎంతోమందికి ప్రేరణగా నిలిచింది. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా మేము తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులమని చెప్పేందుకు గర్వపడతాం.

బాల్యమంతా ఉయ్యూరులోనే:

మాది కృష్ణా జిల్లా మొవ్వ. 1993లో ఉద్యోగ రీత్యా ఒంగోలు చేరాను. ఇక అక్కడే స్థిరపడ్డాను. చిన్నప్పుడు నా బాల్యం అంతా ఉయ్యూరులోనే గడిచింది. పదో తరగతి వరకూ అక్కడే చదువుకున్నాను. ఇంటర్ రాజమండ్రిలో పూర్తి చేశా. డిగ్రీ తిరిగి మా సొంతూరు మొవ్వలోనే కంప్లీట్ చేశా. మా నాన్న గారు వెంకటేశ్వరరావు, అమ్మ పేరు జానకి. ఇద్దరూ విజయవాడలో ఉంటారు. నాకు అన్నయ్య మండవ సాయి సుబ్బారావు, తమ్ముడు నటరాజ్ ఉన్నారు. అన్నయ్య విజయవాడలో, తమ్ముడు నందిగామలో స్థిరపడ్డారు.

రవాణా రంగంలో మొదటి అడుగు:

మొవ్వకు చెందిన వేమూరి సుందరరామయ్య గారు శ్రీ ప్రగతి ట్రాన్స్ పోర్టు పేరిట రవాణా రంగ వ్యాపారం చేసేవారు. మొదట్లో నేను ఆ సంస్థలో చేరాను. అక్కడ చాలా విషయాలు నేర్చుకున్నా. నన్ను నేను సరికొత్తగా తీర్చిదిద్దుకున్నా. అదే సమయంలో 2003లో నాకంటూ సొంత బిజినెస్ చేయాలనే తలంపుతో.. ఆ సంస్థ నుంచి బయటకు వచ్చా. అందులో చేసిన అనుభవం, ఏదైనా సాధించాలనే ఉత్సుకత నన్ను మరో వ్యాపార రంగంవైపు అడుగు వేసేలా చేశాయి.

ఐటీసీకి ప్రధాన వెండర్‌గా ఉన్నాం:

పేపర్ మిల్స్‌కు పల్ప్ ఉడ్ సరఫరా చేసే వ్యాపారం మొదలుపెట్టాను. భద్రాచలం పేపర్ బోర్డు అయిన ఐటీసీకి ప్రధాన వెండర్‌గా వ్యవహరిస్తున్నాం. మా నుంచే ఎక్కువ శాతం పల్ప్ ఉడ్ వారికి చేరుతుంది.

పరోపకారం నా విధానం:

మానవసేవే మాధవసేవ అనే సూత్రాన్ని నేను బలంగా నమ్ముతాను. ఈ భూమి మీద మనమే కాదు మన తోటి వారు కూడా బాగుండాలని నేను ఎప్పుడూ తపిస్తూ ఉంటాను. అందుకోసం మన వంతుగా ఏం చేయగలమో అది ఎప్పుడూ చేస్తూనే ఉంటాను. ఆ క్రమంలోనే ఏడేళ్లుగా సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నా. శ్రీ సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్‌కు వ్యవస్థాపక చైర్మన్‌గా ఉన్నాను. కళ్లు లేని వారికి, దివ్యాంగులకు నా వంతుగా చేయాల్సిన సాయాన్ని అందిస్తున్నా.

దానితో పాటు గ్రాసిమ్ ఇండస్ట్రీస్, జేకే పేపర్స్ వంటి సంస్థలకు కూడా వెండర్‌గా ఉన్నాం. ఏడాదికి 250 కోట్ల టర్నోవర్‌తో ముందుకు వెళ్తున్నాం. వ్యాపారం మొదట్లో ఈ స్థాయిలో లేకపోయినా.. గత 15 ఏళ్లగా మంచి వృద్ధి కనిపిస్తోంది. ఈరోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఒక్కరోజులో వచ్చేసింది కాదు. అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చాం. ప్రత్యక్షంగా 50 మందికి ఉపాధి కల్పిస్తున్నాం. మూడు, నాలుగు వందల మందికి పరోక్షంగా ఉపాధి అందిస్తున్నాం. ఒంగోలులోనే మా సంస్థ ప్రధాన కార్యాలయం ఉంది. తమిళనాడు, కర్ణాటక, ఒడిశా, తెలుగు రాష్ట్రాల్లో కలిపి నాలుగు బ్రాంచ్‌లు ఉన్నాయి. తెలంగాణలోని భద్రాచలం, ఒడిశాలోని రాయగఢ, కర్ణాటకలోని దావణగిరి, తమిళనాడులోని ఈరోడ్‌లో మా సంస్థ బ్రాంచ్‌లు పనిచేస్తున్నాయి.

కమ్మ వారి సేవా సంఘం ద్వారా 'ప్రకాశం':

ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం ఏర్పాటు చేసి..సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఈ సంఘంలో 27 మంది కార్యవర్గ సభ్యులుగా ఉన్నారు. సభ్యుల సంఖ్య విషయానికి వస్తే 2 వేల మంది పైగానే ఉన్నారు. ఆఫీస్ రెండు పూటలా తెరిచే ఉంటుంది. వారంలో ఆరు రోజులు ఆఫీస్ తెరిచే ఉంచుతాం. విశ్రాంత ఉపాధ్యాయులు ఎక్కువమంది సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ఉంటారు. ఈ సంఘం ద్వారా ముఖ్యంగా విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. కమ్మ వారిలోని పేదలకు, తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరు లేని పిల్లలను అక్కున చేర్చుకుంటున్నాం. కేజీ నుంచి పీజీ వరకు..వారి విద్యకయ్యే ఖర్చులన్నీ మేమే భరిస్తున్నాం. పాఠశాలలకు, కళాశాలలకు నేరుగా మేమే ఫీజులను కడతాం. పిల్లలే తగిన బడిని ఎంచుకొనే అవకాశం కల్పిస్తున్నాం. ప్రతిభ ఆధారంగా కాకుండా చదువుకోవాలనే ఆసక్తి, ఉత్సుకత ఉన్న వాళ్లను ప్రోత్సహిస్తున్నాం. ఆర్థిక పరిస్థితి సహకరించక చదువు మానేసి పిల్లలను గుర్తించి వారికి విద్య చేరువయ్యేలా చేస్తున్నాం. స్వయం ఉపాధి కోసం ఎవరైనా మమ్మల్ని సంప్రదిస్తే సాయం చేస్తున్నాం. టిఫిన్ బండి, ఇతర స్వయం ఉపాధి పనులు చేసుకుంటాం... తగిన ఆర్థిక సాయం చేయమని కోరితే.... తప్పకుండా వారికి మా వంతు తోడ్పాటు అందించి... వారి జీవితానికొక దారి చూపుతున్నాం. అలాగే క్రీడాపరంగా ప్రతిభ ఉండి... ఆర్థికంగా ఖర్చు చేయలేక ఎవరైనా ఆగిపోతే మేము అండగా నిలుస్తున్నాం. విదేశీ పర్యటనలకు, ఇతరత్రా వారి ఖర్చులకు చేయూత అందిస్తున్నాం. అనూహ్యంగా ఎవరైనా ఆపదలో చిక్కుకున్నా, ప్రమాదాల్లో మరణించినా వారి కుటుంబాలకు ఆర్థికసాయం చేసి అండగా నిలుస్తున్నాం. మా ఈ సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా సాగుతున్నాయి.

ఉచితంగా ల్యాప్‌టాప్‌లు ఇస్తున్నాం:

ప్రకాశం జిల్లాలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి వివిధ కోర్సుల్లో చేరే విద్యార్థుల ఫీజుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఎల్‌కేజీ నుంచి డిగ్రీ

వరకు చదివే విద్యార్థులకు జూన్ లో మీటింగ్ పెట్టి.. వారు కోరిన విధంగా ఫీజుల చెల్లింపు గురించి తెలియజేశాం. అలాగే మరో మీటింగ్ పెట్టి ఎంసెట్‌లో మంచి ప్రతిభ చూపిన విద్యార్థులకు ఇంజినీరింగ్ చదివేందుకు తగిన సాయం చేస్తాం. మంచి ర్యాంకులు తెచ్చుకున్న వారు దరఖాస్తు చేసుకుంటే ఫీజ్ కట్టడమే కాకుండా వారికి ఎంతగానే ఉపయోగపడే ల్యాప్‌టాప్‌లను ఉచితంగా అందజేస్తాం. ల్యాప్‌టాప్ ఇస్తే వారికి నాలుగేళ్లూ కూడా ఎంతగానో ఉపయోగపడుతుంది కదా అనేది మా ఉద్దేశం. "మా కమ్మ సంఘం వాళ్లు ఈ ల్యాప్‌టాప్ ఇచ్చారు. మనం మరింత ఉన్నతంగా

చదువుకొని... వాళ్లు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకూడదు" అని అనుకుంటారని మేము భావిస్తున్నాం. వారిలో స్ఫూర్తిని నింపేందుకు ఈ మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. గతేడాది నుంచే ఈ విధానాన్ని ప్రారంభించాం. ఈ కార్యక్రమానికి కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మం చౌదరిని ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. వన భోజనాలు వంటి వాటికన్నా కమ్మ కులంలో పిల్లలు చదువుల కోసం ఇబ్బంది పడకూడదనే ఆలోచనే మేము ఎక్కువ చేస్తున్నాం. అందుకే వన భోజన కార్యక్రమాలకు దూరంగా ఉన్నాం. ఫీజులు కట్టే కార్యక్రమమే.. పెద్ద వనభోజనాలుగా భావిస్తూ ఉంటాం.

కమ్మవారు కాకపోయినా సాయం ఆగదు:

70 శాతం కమ్మ, 30 శాతం కమ్మేతర విద్యార్థులకు సాయం చేస్తున్నాం. ప్రకాశం జిల్లా కమ్మ సేవా సంఘం బైలాలోనే ఈ విషయాన్ని పేర్కొన్నాం. కమ్మ సామాజిక వర్గం మీద విషం జిమ్ముతూ చాలా మంది ఉంటారు. లేని పోనివి కల్పించి చెబుతూ ఉంటారు. అవన్నీ అసత్యాలు అని చెప్పాలని, కమ్మవారు సేవాతత్పరులు అని, ఇతర కులాలపై వారికి ఎలాంటి కల్మషం ఉండదని చెప్పేందుకు కృషి చేస్తున్నాం. విరాళాలు ప్రస్తుతం కమ్మ వారి నుంచి మాత్రమే తీసుకుంటున్నాం. సాయం మాత్రం కమ్మ వారితో పాటు మిగిలిన సామాజిక వర్గాల వారికి కూడా చేస్తున్నాం.

వన్ కే డోనర్స్ క్లబ్ అండ:

కమ్మవారిది గతమెంతో ఘనం. ఈ విషయంలో ఎలాంటి అనుమానం లేదు. అలా అని అదే పనిగా చెప్పుకుంటూ ఉంటే ఏం లాభం. దానికన్నా పది మందికి సాయం చేయాలి... మరెంతో మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలనేది మా సంకల్పం. మంచి విద్యను అందించాలి, క్రీడా ప్రతిభ ఉంటే మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలి అనేది మా తపన. కమ్మ వారిలో ఉన్న వాళ్లు బాగానే ఉన్నారు. కానీ మధ్యస్థంగా ఉన్న వాళ్ల మాత్రం చాలా నలిగిపోతున్నారు. కరోనా అనంతరం చాలామంది కూలీలుగా కూడా మారిపోవాల్సి వచ్చింది. భర్త చనిపోయిన మహిళలు తమ పిల్లలను చదివించుకోలేకపోతున్నారు. అత్మాభిమానం చంపుకొని వాళ్లు బయటకు వచ్చి ఎవరినీ సాయం అడగలేరు. అందుకని ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం... అలాంటి

వారిని గుర్తించే పనిని తలకెత్తుకుంది. పెద్ద పెద్ద దాతల వద్దకు వెళ్లి మేము అడగడం లేదు. ముఖ్యంగా వన్ కే డోనర్స్ క్లబ్ అనేది ఒకటి పెట్టాం. నెలకు వెయ్యి రూపాయలు దాతలు వాళ్లకు వాళ్లే ఇచ్చేలా కార్యక్రమాన్ని రూపొందించాం. 500 నుంచి 600 మంది మాకు వితరణ చేసే వాళ్లు ఉన్నారు. ఇలా వచ్చిన డబ్బులతో పిల్లలు ఫీజులు కడుతున్నాం. ఇలా సాయం చేసే 600 మందితో గెట్ టు గెదర్ పెడతాం. అప్పుడు వాళ్ల బంధువులను కూడా ఆ కార్యక్రమానికి ఆహ్వానిస్తాం. మొత్తంగా 800 వందల మంది వరకు ఒక్కచోటు చేరతాం. దాంతో వాళ్లు బంధువుల్లో కూడా స్ఫూర్తిని రగిలిస్తాం. ఆ విధంగా దాతల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది. సేవా పథం కూడా విస్తరిస్తుంది. ముఖ్యంగా పరోపకారంతో పాటు సమాజంలో పరస్పరం సంబంధ బాంధవ్యాలు ఏర్పడతాయి. పరిచయాలు పెరుగుతాయి. ఎప్పుడైతే పరిచయాలు పెరిగాయో అప్పుడు మానవత్వం కూడా పెరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని ప్రతి రెండు నెలలకు ఒకసారి చేస్తూ ఉంటాం. ఎప్పటికప్పుడు అభిప్రాయాలను, ఆలోచనలను పంచుకొని.. ఇంకా కొత్తగా ఏం చేయాలని అనే దానిపై చర్చిస్తాం. మొత్తంగా ప్రకాశం జిల్లా కమ్మ వారి సేవా సంఘం బలోపేతం కావాలనేదే మా ఉద్దేశం. మొత్తం వెయ్యి మంది ఈ పుణ్య కార్యక్రమంలో భాగస్వాములను చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ విధంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి మరెంతో మంది ముఖాల్లో చిరునవ్వులు చూడాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. వన్ కే డోనర్స్ క్లబ్ మొదట ప్రకాశం జిల్లాలో అమలు చేశాం. ఇప్పుడు ఇతర జిల్లాల వాళ్లు కూడా మేము కూడా చేస్తామని అడుగుతున్నారు. మొదట్లో క్లబ్ ఏర్పడటానికి కొంత సమయం పడుతుంది. కానీ ఆ తర్వాత క్రమంగా సంఘం బలపడుతుంది.

కమ్మ వారి సేవా సమాఖ్యకు బీజం:

ప్రకాశం జిల్లాలో చేస్తున్న మంచి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని నిర్ణయించి.. ముందుడగు వేశాం. కమ్మ వారి సేవా సమాఖ్యను ఏర్పాటు చేయడం జరిగింది. స్టేట్ కమ్మ వారి సేవా సమాఖ్య ప్రధాన కార్యాలయం మంగళగిరిలో పెట్టాం. ప్రకాశం జిల్లాలో చేస్తున్న మంచి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగానూ అమలు చేసేందుకు కృషి చేస్తున్నాం. ముఖ్యంగా సివిల్స్‌కు సిద్ధమయ్యే వారికి బాలాలత మేడమ్ గారి దగ్గర మంచి కోచింగ్ అందిస్తున్నాం. అలాగే ఇంటర్నేషనల్ కమ్మ భవన్‌ను అమరావతిలో కట్టాలని నిర్ణయించాం. తుళ్లూరులో ఇటీవల ఒక సమావేశం కూడా నిర్వహించాం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మనుగడలోకి వచ్చిన కమ్మ కార్పొరేషన్‌తోనూ కలిసి పనిచేస్తున్నాం. మా సమాఖ్య తరపున చేసే మంచి కార్యక్రమాలకు కమ్మ కార్పొరేషన్ వాళ్లను పిలుస్తున్నాం.

సేవా కార్యక్రమాల విస్తరణ వ్యూహం:

సీఎస్ఆర్ ఫండ్స్ కూడా పెద్దఎత్తున సేకరించాలని నిర్ణయించాం. ఎందుకంటే ఇప్పటివరకూ ఒక రేంజ్ స్కూల్స్ వరకే మనం చదివించగలుగుతున్నాం. కానీ సీఎస్ఆర్ ఫండ్స్ కూడా పెద్దఎత్తున మన సేవా కార్యక్రమాలకు తోడు అయితే.. ఇంకా మంచి విద్యా సంస్థల్లో పిల్లలను చదివించడానికి కుదురుతుంది అనేది మా ఉద్దేశం. యువతీయువకులెవరూ కూడా డబ్బు లేదనే కారణంతో చదువు మానేసి పరిస్థితి ఉండకూడదనేదే మా లక్ష్యం. ఆ తర్వాత వైద్యం, క్రీడా రంగాల్లోనూ అండగా ఉంటున్నాం.

నా భార్య పేరు సవిత. తను నాకు అన్ని విధాలా అండగా ఉంటుంది. నాకొక కుమారుడు సాయి సుందర్. తను ఇప్పుడు నా వ్యాపార కార్యక్రమాలను చూస్తున్నాడు. నా భార్య, కుమారుడు కూడా నాకు చాలా సాయపడుతూ ఉంటారు. నేను సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేయడానికి కూడా వెనక నుంచి ఎంతో తోడ్పాటు అందిస్తారు. మా అబ్బాయి చేతికి అందివచ్చాడు కాబట్టి తను మా వ్యాపారం చూసుకుంటున్నాడు. దీంతో నాకు వెసులుబాటు దొరికి.. నాకెంతో ఇష్టమైన ఈ సేవా కార్యక్రమాలపై దృష్టి పెట్టాను. వ్యాపారంలోనే కాదు నా సేవా కార్యక్రమాల్లోనూ నా కుమారుడు వారసత్వం తీసుకుంటాడు అనడంలో ఎలాంటి సందేహం లేదు.

చాలా మంది ప్రముఖులను కలిసి ఫండ్స్ మరిన్ని సమకూరేలా చూస్తున్నాం. కేవలం సిటీల్లో ఉండేవాళ్లకే కాకుండా పల్లెల్లో విద్యార్థులకు కూడా మేమే చేసే సేవా కార్యక్రమాల గురించి తెలియాలి అని, వాళ్లు లబ్ధి పొందాలి అనే ఉద్దేశంతో ప్రచార కార్యక్రమాలను విస్తృతంగా చేస్తున్నాం. కొందరు పబ్లిసిటీ పిచ్చి అంటూ విమర్శలు చేస్తున్నారు. వాళ్లు ఏమనుకున్నా కానీ.. మారుమూల పల్లెల్లోని పేద విద్యార్థులకు కూడా మేమం చేస్తున్న సేవలు తెలిస్తే, వాళ్లకు మేలు జరిగితే అంతా కన్నా ఏం కావాలి..? వీళ్లు మన కమ్మ పెద్దలు, వీళ్ల వద్దకు వెళితే మనకు మంచి జరుగుతుంది అనే భావన వాళ్లలో రావాలి అనేదే మా ఉద్దేశం. అందుకే విమర్శలు పట్టించుకోకుండా మంచి పనులు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం.

సమాజానికి తిరిగి ఇవ్వండి:

విద్యార్థులు, యువతీయువకులారా.. ముందు మీరు బాగా చదువుకోండి. కష్టపడి పైకి రండి . మీ తల్లిదండ్రులను బాగా చూసుకోండి. అలాగే మీలాంటి వారికి అండగా నిలవండి. వారిని జీవితంలో ఉన్నతస్థాయికి తీసుకొచ్చేందుకు మీ వంతు సాయం చేయండి. సమాజానికి ఎంతో కొంత తిరిగి ఇవ్వాలి అనేది మీరు దృష్టిలో పెట్టుకోండి. అన్నింటి కన్నా ముందు నిజాయతీగా ఉండండి. వెయ్యి రూపాయల జీతంతో నా ప్రస్థానం ప్రారంభమైంది. ఇప్పుడు మరికొందరికి ఉపాధి చూపే స్థాయికి చేరాను. ఎవరి కాళ్లపై వాళ్లు నిలబడేందుకు కావాల్సిన విద్యను యువతకు అందించేందుకు కృషి చేస్తున్నాను. ఇదంతా మంచి సంకల్పం ఉండటం వల్లనే సాధ్యమైంది. యువతా.. మీరు కూడా అంతే. చేసే పనిని పూర్తి నిష్ఠతో చేయండి.

పదిమందిలో స్ఫూర్తిని నింపడంలో మండవ మురళీకృష్ణ గారు ఎప్పుడూ ముందు ఉంటారు. అంతేకాదు అందరినీ ఒకతాటిపైన నిలపడంలో ఆయన తన మార్కు చూపిస్తూ ఉంటారు. కాబట్టే ఎంతోమంది యువతకు మేలు జరిగేలా చేయగలిగారు. మరెంతో మంది దాతలు ముందుకు వచ్చేలా కృషిచేయడంలో ఆయన పాత్ర చాలా ఉంది. ఆదర్శవంతమైన వ్యాపారవేత్తగా ఇప్పటికే గుర్తింపు తెచ్చుకున్న ఆయన..సంపాదన సంపాదన... అంటూ పాకులాడకుండా తోటి మనిషి బాగు కోసం తపిస్తున్నారు. యువత భవిత కోసం మంచి మనసుతో ఆలోచిస్తున్నారు. ఇలాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారు. ఎందుకంటే సాటి వారి కోసం ఆలోచించే వాళ్లు చాలా తక్కువ మంది ఉంటున్న ఈరోజుల్లో మురళీకృష్ణ మూర్తీభవించిన వ్యక్తిత్వం అందరికీ ఆదర్శనీయం.

ఫోన్ : 9440 265 454



క్యాన్సర్ బాధితుల ఆశాజ్యోతి

బసవతారకం ఆసుపత్రి

ఒక తల్లి ఆవేదన, ఆలోచన నేడు ఎంతోమందికి దారిచూపుతోంది. ఆమె చూపిన మార్గం మరెంతో మందికి స్వాంతన చేకూర్చుతోంది. తల్లికిచ్చిన మాట కోసం బిడ్డ వడుతున్న ఆరాటం...ఒక మహమ్మారిపై అతడు సాగిస్తున్న పోరాటం.. దేశ చరిత్రలో ప్రత్యేక చరిత్రను లిఖించుకుంది. పేద, మధ్యతరగతి ప్రజలకు అసమాన సేవలు అందిస్తూ.. పాతికేళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుంది. అదే క్యాన్సర్ చికిత్సను బడుగులకు సైతం అందుబాటులోకి తీసుకురావాలనే సంకల్పంతో హైదరాబాద్‌లో ప్రారంభించిన బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ భవ్య చరిత్ర.



ఘనంగా రజతోత్సవం:

మానవత్వం, సేవాభావంతో క్యాన్సర్ బాధితులకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిన బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి.... రజతోత్సవాలు గతేడాది ప్రారంభమై ఈ ఏడాది జూన్ 22న హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్‌లో ఘనంగా ముగిశాయి. ఆసుపత్రి ఛైర్మన్, మేనేజింగ్ ట్రస్టీగా నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, పూర్వ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రుల అనుప్రియా పటేల్, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరుకాగా... కేంద్రమంత్రి జేపీ నడ్డా వర్చువల్‌గా పాల్గొన్నారు. తెలుగు రాష్ట్రాల మంత్రులు దామోదర్ రాజనర్సింహా, సత్యకుమార్ యాదవ్, ఆసుపత్రి ఛైర్మన్ బాలకృష్ణ, రామోజీ గ్రూప్ సంస్థల సీఎండీ సీహెచ్ కిరణ్, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఎంపీ పురందేశ్వరి, బాలకృష్ణ సతీమణి వసుంధర, చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, నారా బ్రాహ్మణి, ఎంపీ భరత్, ఆయన సతీమణి తేజస్విని, సినీ దర్శకులు కొరటాల శివ, అనిల్ రావిపూడి, బాబీ, బోయపాటి శ్రీను, ప్రముఖ వైద్యులు డాక్టర్ నాగేశ్వరరెడ్డి, కంచెర్ల రవీంద్రనాథ్, కంచెర్ల రమేశ్, గూడూరు సత్యనారాయణ, సెంథిల్ రాజప్ప, సుబ్రహ్మణ్యేశ్వరరావు, రాకేష్ కలపాల, నిమ్స్ డైరెక్టర్ రాహుల్

దేవరాజ్, హైదరాబాద్ సీపీ సజ్జనార్, ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ సహా పలువురు పాల్గొన్నారు.

వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన సంగీత విభావరి అలరించింది. ప్రముఖ కూచిపూడి నాట్య గురువు, క్యాన్సర్‌ను జయించిన పి.రమాదేవి తన శిష్య బృందంతో కలిసి ప్రదర్శించిన శాస్త్రీయ నృత్య రూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతకు ముందు సినీ నటీమణులు గౌతమి, మమతా మోహన్‌దాస్, పలువురు క్యాన్సర్ విజేతలు.. తాము వ్యాధిని ఎదుర్కొన్న తీరును వివరించారు. బసవతారకం ఆసుపత్రిలో రోగులకు విశేష సేవలందించిన వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా సత్కరించారు. ఆసుపత్రికి, క్యాన్సర్ బాధితులకు ఆర్థికంగా, సామాజికంగా అండగా నిలిచిన పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు జ్ఞాపికలు అందజేశారు.

వేల కుటుంబాల్లో వెలుగులు: చంద్రబాబునాయుడు



పేదవర్గాలకు నిజమైన గుండె ధైర్యం బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి అని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 25 ఏళ్లుగా తెలుగు ప్రజలకే కాకుండా ఇతర రాష్ట్రాల వారికీ సేవలు అందిస్తోందన్నారు. లాభాపేక్ష లేని సంస్థలు వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చినప్పుడే పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందన్నారు. దేశంలో ఏటా 15 లక్షల క్యాన్సర్ కేసులు నమోదవుతుండగా సుమారు 9 లక్షల మంది మరణిస్తున్నారన్నారు. మహిళల్లో వచ్చే బ్రెస్ట్ క్యాన్సర్‌ను ముందుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని తెలిపారు. ఈ ఆసుపత్రి వేల కుటుంబాలకు ధైర్యాన్ని, వెలుగును ఇచ్చిందన్నారు. ఆసుపత్రిలో 650 పడకలు, 250 మంది వైద్య నిపుణులు, ఏటా 3 లక్షల మంది అవుట్ పేషెంట్లు, 90 వేల మంది ఇన్‌పేషెంట్లు ఉంటారన్నారు. అమరావతిలో వెయ్యి పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తున్నందుకు మేనేజ్‌మెంట్‌ను అభినందించారు. సమైక్య రాష్ట్రంలో, రాష్ట్ర విభజన తర్వాత ఆసుపత్రికి అన్ని ప్రభుత్వాలు, పార్టీలు సహకరించాయని ప్రశంసించారు. బసవతారకం ఆసుపత్రి నాన్ ప్రాఫిటబుల్ సంస్థల్లో దేశంలోనే ఆదర్శంగా నిలుస్తోందని.. ప్రజారోగ్యాన్ని ప్రభుత్వం మాత్రమే కాపాడలేదని, లాభాపేక్షలేని సంస్థలూ ఈ రంగంలోకి రాగలిగితే పేద ప్రజలకూ మెరుగైన వైద్యం అందుతుందన్నారు .

ఎన్టీఆర్ ధర్మపత్ని బసవతారకం క్యాన్సర్‌తో మృతి చెందగా.. భవిష్యత్తులో ఏ పేదవాడు కూడా ఆర్థిక ఇబ్బందులతో వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతో ఈ ఆసుపత్రికి ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని చంద్రబాబు తన ప్రసంగంలో వెల్లడించారు. అప్పట్లో చెన్నై అడయార్ ఆసుపత్రి, ముంబయిలోని టాటా ఆసుపత్రి వంటివి మాత్రమే ఉండేవని.. చివరకు అమెరికాలో వైద్యం అందించినా ఆమె తమకు దక్కలేదన్నారు. పేదలకు ఇబ్బంది లేకుండా చూడాలనే లక్ష్యంతో ఆసుపత్రి కట్టాలనే ఆలోచనే ఎన్టీఆర్ దార్శనికత అని కొనియాడారు. తండ్రి మొక్కనాటితే కుమారుడు బాలకృష్ణ కల్పవృక్షంగా తయారు చేశారని.. ఆసుపత్రిని క్యాన్సర్ బాధితులకు దేవాలయంగా మార్చారని ప్రశంసించారు. ట్రస్ట్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన బాలకృష్ణ అన్‌స్టాపబుల్‌గా ఆసుపత్రిని ముందుకు తీసుకెళ్తున్నారని అభినందించారు. బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో 1,600కిపైగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారని, 3 లక్షల కంటే ఎక్కువ మందికి ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు చేసి అవగాహన కల్పించినట్లు తెలిపారు. సినీ రంగంలో అగ్రనటుడిగా బిజీగా ఉంటూ ఆసుపత్రిని సమర్థంగా ముందుకు నడుపుతూ రోగుల గుండెల్లో బాలకృష్ణ ఆత్మీయ నేస్తంగా నిలిచారని చంద్రబాబు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ మొట్టమొదటగెలిచే నియోజకవర్గం హిందూపురమని అన్నారు. తల్లి బసవతారకం పేరు మీద కుమారుడు.. తండ్రి ఎన్టీఆర్ పేరుతో కుమార్తె సేవ చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా నారా భువనేశ్వరి తలసీమియా బాధితులకు అండగా నిలుస్తున్నారని వెల్లడించారు. స్వర్ణోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

అమ్మ ప్రశ్నే.. లక్ష్యంగా మారింది: నందమూరి బాలకృష్ణ

ఈ రోజు నేను మీ ముందుకు ఓ నటుడిగా, ప్రజాప్రతినిధిగా రాలేదు. కుమారుడిగా వచ్చా. 1984లో మా తల్లి బసవతారకం క్యాన్సర్‌తో ఓ యుద్ధమే చేశారు. కోలుకోవడం గురించే కాదు.. చికిత్సకయ్యే ఖర్చుల గురించీ మా అమ్మ ఆందోళన చెందారు. 'మనకు స్తోమత ఉంది కాబట్టి వ్యాధితో పోరాడుతున్నాం. మరి లేనివారి పరిస్థితేంటి?' అని అప్పుడు అమ్మ ప్రశ్నించారు. ఆ ప్రశ్నే మా బాధ్యతను తెలియజేసింది. మా నాన్న ఎన్టీఆర్ దాన్నో లక్ష్యంగా తీసుకున్నారు. చికిత్స అందుబాటులో లేక ఒక్క ప్రాణం కూడా పోకూడదనే పట్టుదలతో 1989లో ఈ సంస్థకు పునాది వేశారు. అలా.. నిబద్ధతతో, ఒక ఆశయంతో నిర్మించాం. సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ కోడెల శివప్రసాదరావు, డా.తులసీదేవి పోలవరపు, డా.కాకర్ల సుబ్బారావు.. నాన్న ఆశయ సాకారానికి అవసరమైనప్పుడల్లా అత్యంత బలంగా నిలిచారు. అప్పటి ప్రధాని వాజ్‌పేయీ, ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబు దీన్ని ఒక ఆసుపత్రిగా కాకుండా.. ఒక జీవరేఖకు నాంది పలుకుతున్నట్లు ప్రారంభించారు. ఈ ప్రస్థానంలో దేశంలోనే సమగ్ర క్యాన్సర్ కేంద్రాల్లో ప్రముఖ సంస్థగా ఆసుపత్రి ఎదిగింది. నేడు 650 పడకలతో ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పించాం. ఇన్నేళ్లలో 3.75 లక్షలకుపైగా రోగులు చికిత్స పొందారు. భయంతో వచ్చిన రోగి.. చిరునవ్వుతో ఇంటికి వెళ్లేలా చేయడమే మా లక్ష్యం. ఈ ప్రయాణంలో మేం ఒంటరి కాదు.. సీఎస్ఆర్ ద్వారా ఎన్నో సంస్థలు మద్దతుగా నిలిచాయి. ప్రభుత్వాలు సహకరించాయి. గొప్ప మైలురాయిని చేరుకున్న ఈ సందర్భంగా గొప్ప బాధ్యతలనూ స్వీకరిస్తున్నాం. అమరావతిలో వెయ్యి పడకల ప్రపంచస్థాయి క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణంతో పాటు హైదరాబాద్‌లో ఇంకా అత్యాధునిక వసతులతో ముందుకు సాగుతాం" అని నందమూరి బాలకృష్ణ అన్నారు.

ప్రజలకు మరింత చేరువకావాలి:
వెంకయ్యనాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి

బసవతారకం ఆసుపత్రి సేవలను మరింత విస్తరించి, ప్రజలందరికీ చేరువ చేయాలి. విద్య, వైద్యాన్ని ఒక మిషన్ లాగా, ఎలాంటి కమీషన్, స్వార్థం లేకుండా అందించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలందరికీ ఉచితంగా క్యాన్సర్ పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలి. తక్కువ ధరలకే ప్రేమపూర్వకంగా వైద్యం అందిస్తున్న బసవతారకం వైద్యులు, సిబ్బంది సేవలు అభినందనీయం. ఆసుపత్రికి విరాళాలు ఇస్తూ తోడ్పాటునందించిన పూనవరం రాఘవరావు, పూనవరం తులసి, ఇతర దాతలందరికీ కృతజ్ఞతలు. వైద్యులు సెంథిల్ రాజప్ప, సోమేశ్వరరావు, కృష్ణయ్య, సిబ్బంది అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు.

ప్రజల అవగాహన పెంచాలి :
దామోదర్ రాజనర్సింహ , తెలంగాణ వైద్యారోగ్య శాఖ మంత్రి

బసవతారకం ఆసుపత్రి.. ఎన్టీఆర్ ఆశయాలకు, బసవతారకం ధైర్యానికి, స్ఫూర్తికి సజీవ నిదర్శనంగా నిలిచింది. ఈ ఆసుపత్రి ఎన్టీఆర్ దూరదృష్టి, కరుణ, ఆశయాలకు నిదర్శనం. క్యాన్సర్ రోగులందరికీ ఓ ఆశాకిరణం. తెలంగాణలోనూ క్యాన్సర్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. క్యాన్సర్‌తో కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయి. ఈ వాస్తవాన్ని గ్రహించి.. ప్రజల్లో అవగాహన పెంచడం, వ్యాధిని ముందుగానే గుర్తించడం, సరైన చికిత్స అందించడంపై తెలంగాణ ప్రభుత్వం సమగ్ర విధానాన్ని అమలు చేస్తోంది అని ఆ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.

నిస్వార్థ సేవలకు నిలువుటద్దం: కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా

ఎన్టీఆర్ ఏర్పాటు చేసిన బసవతారకం ఆసుపత్రి నిస్వార్థ, సమగ్ర క్యాన్సర్ వైద్యసేవలకు నిదర్శనం. వంద పడకలతో మొదలైన ఆసుపత్రి నేడు 650 పడకలకు విస్తరించి, క్యాన్సర్ పరీక్షలు, చికిత్సలో అత్యాధునిక వైద్యపరికరాలను సమకూర్చుకుంది. 250 మందికిపైగా డాక్టర్లు, ప్రఖ్యాతి గాంచిన వైద్యనిపుణులు ఉన్న ఈ ఆసుపత్రి ఆర్గాన్ బేస్డ్ ఆంకాలజీకి ప్రత్యేకం. ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్రం క్యాన్సర్ నిరోధానికి

ప్రపంచస్థాయి క్యాన్సర్ వైద్య సేవలను లాభాపేక్ష లేకుండా అందించేందుకు 1988లో నందమూరి తారక రామారావు గారి ఆధ్వర్యంలో ఈ వైద్యనంస్థ ఏర్పాటు చేయాలన్న ఆలోచన మొగ్గతొడిగింది. వైద్య రంగ నిపుణులు, ప్రవాస భారతీయులు, దాతల సహకారంతో ట్రస్ట్ ఏర్పా టుకు పునాదులు పడ్డాయి. 2000 జూన్ 22న అప్పటి ప్రధా నమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయీ చేతుల మీదుగా 100 పడకలతో ఆసుపత్రి ప్రారంభమైంది. అనంతరం సేవల విస్తరించుకుంటూ ప్రస్తుతం 650 పడకల సామర్థ్యంతో దేశంలోనే ప్రముఖ సమగ్ర క్యాన్సర్ చికిత్స, పరిశోధనా కేంద్రంగా ఎదిగింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ తో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి వేల మంది రోగులు వచ్చి చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఏటా 3 లక్షల మందికిపైగా అవుట్ పేషెంట్లు, సుమారు 90 వేల మంది ఇన్ పేషెంట్లకు ఆసుపత్రి సేవలందిస్తోంది.

ఇప్పటివరకు 8వేలకుపైగా క్యాన్సర్ శస్త్రచికిత్సలు, 86 బోన్ మ్యారో మార్పిడి చికిత్సలు విజయవంతంగా నిర్వహించారు. క్యాన్సర్ చికిత్స కోసం ఆసుపత్రిని ఆశ్రయించే వారిలో 65 శాతానికి పైగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారే ఉన్నారు. ప్రభుత్వ ఆరోగ్య పథకాల పరిధిలోని లబ్ధిదారులకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తోంది.

తల, మెడ, రొమ్ము, సర్వైకల్, ప్రొస్టేట్ క్యాన్సర్లతో పాటు వివిధ అవయవాలకు సంబంధించిన క్యాన్సర్లకు సమగ్ర చికిత్సలను ఈ ఆసుపత్రిలో అందిస్తున్నారు. సర్జికల్, మెడికల్, రేడియేషన్ ఆంకాలజీ రంగాల్లో ప్రత్యేక నైపుణ్యం కలిగిన సుమారు 250 మంది వైద్యులు, వైద్య సిబ్బంది రోగులకు సేవలందిస్తున్నారు. క్యాన్సర్ బాధితుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టిసారిస్తూ నొప్పి నివారణ, సంపూర్ణ సంరక్షణకు సేవలు అందించే ప్రత్యేక పాలియేటివ్ కేర్ యూనిట్‌ను ఆసుపత్రి నిర్వహిస్తోంది. క్యాన్సర్ ముందస్తు గుర్తింపు లక్ష్యంతో మొబైల్ స్క్రీనింగ్ బస్సు ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరీక్షలు నిర్వహిస్తోంది.

బహుముఖ కార్యాచరణతో ముందుకు వెళ్తోంది.

ఎన్టీఆర్ దార్శనికతకు నిదర్శనం :

కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్

ఎన్టీఆర్ దార్శనికత 'బసవతారకం'ఆసుపత్రిని నిర్మించడం మాత్రమే కాదు.. సమాజంలోని పేద, వెనుకబడిన వర్గాలకు తక్కువ ధరల్లో నాణ్యమైన క్యాన్సర్ వైద్యాన్ని అందించడం. దేశంలో క్యాన్సర్ పెద్ద ప్రజారోగ్య సవాలుగా మారింది. ఏటా దాదాపు 15 లక్షల కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీన్ని సకాలంలో గుర్తిస్తే.. కుటుంబాలపై పడే ఆర్థిక, మానసిక భారం ఎంతో తగ్గుతుంది. కేంద్రం క్యాన్సర్ చికిత్సలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది.

పేదల ప్రాణాలు కాపాడే ఆసుపత్రి:

కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి పేద ప్రజల ప్రాణాలను కాపాడటానికి పుట్టింది. సీఎం చంద్రబాబు సహకారంతో అమరావతిలోనూ 21 ఎకరాల్లో సుమారు 700 కోట్లతో రెండు దశల్లో వెయ్యి పడకలతో బసవతారకం ఆసుపత్రి ఏర్పాటవుతోంది. ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆత్మగౌరవ ఉద్యమమైతే.. బసవతారకం ఆసుపత్రి మానవతా ఉద్యమం. KV

పొగాకు రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

భారత ప్రభుత్వం టొబాకో బోర్డు ద్వారా 120 మిలియన్ల కేజీల వరకు 2025-26 సీజన్‌లో పొగాకు పండించవచ్చని రైతులకు అనుమతి ఇచ్చింది. సుమారు అదే స్థాయిలో పండించగా జూన్ 10 నాటికి కనీసం 15 మిలియన్లు కూడా వేలం కేంద్రాల ద్వారా అమ్ముడు పోక, పెరిగిన ఖర్చులతో, చేసిన అప్పులతో పొగాకు రైతులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఏపీలో 16, కర్ణాటకలో 10 మొత్తం 26 వేలం కేంద్రాల ద్వారా కొనుగోళ్లు జరుగుతాయి. ఈ సంవత్సరం డీలర్ లు అందరూ సిండికేట్ అయినందున ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిరోజు, ప్రతి వేలం కేంద్రంలో కనీస స్థాయిలో కూడా పొగాకు అమ్ముడుపోని పరిస్థితి ఏర్పడింది. వేలం కేంద్రానికి తెచ్చిన బేళ్లలో అధిక శాతం "రిజెక్ట్" చేస్తున్నందున వాటిని మరలా స్వగ్రామాలకు తీసుకెళ్లటానికి, కొంతమంది రైతులు కోల్డ్ స్టోరేజీలకు తరలించడానికి రవాణా ఖర్చులు భారమై అల్లాడుతున్నారు. 2025-26 సంవత్సరంలో పొగాకు రైతులకు అన్ని ఖర్చులూ తడిసి మోపెడయ్యాయి. ఒక్కొక్క బ్యారన్‌కు సుమారు 13 నుంచి 14 లక్షలు ఖర్చులు కాగా, వేలం కేంద్రాలలో పొగాకు బేళ్లు అమ్ముడుపోక రోజూ వేలం కేంద్రాల చుట్టూ తిరుగుతూ రైతులు దిక్కుతోచని పరిస్థితులలో ఆందోళన చెందుతున్నారు.

-బెజవాడ వెంకట్రావు, జనరల్ సెక్రెటరీ
ఏ పీ కాకతీయ సేవా సమాఖ్య
మొబైల్: 9246464649

గత సీజన్ లో మన దేశం నుంచి రూ.16,728 కోట్ల విలువైన 3,64,575 మెట్రిక్ టన్నుల (1.3 బిలియన్ టన్నులు) పొగాకు ఎగుమతి జరిగింది. ఏపీలో ఈ సీజన్ 2025-26 కు పొగాకు బోర్డు అనుమతి ఇచ్చింది 120 మిలియన్ కేజీలు. ఒక్కొక్క బ్యారన్ ద్వారా యావరేజ్‌గా 36.10 క్వింటాళ్లలో ఇప్పటికీ కనీసం 10 క్వింటాళ్లు కూడా బోర్డు ద్వారా కొనుగోలు జరగనందున.. రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. చైనా 21.28 లక్షల మెట్రిక్ టన్నులు పండించి మొదటి స్థానంలో, బ్రెజిల్ 6.83 లక్షల మెట్రిక్ టన్నులు పండించి మూడవ స్థానంలో ఉన్నప్పటికీ, నాణ్యమైన ఎఫ్‌సీవీ రకంతో ప్రపంచం మొత్తానికి అద్భుతమైన క్వాలిటీ పొగాకు అందిస్తున్నది మన దేశం మాత్రమే. రెండో స్థానంలో ఉన్న మనం దేశవ్యాప్తంగా 4,91,370 హెక్టార్ల భూమిలో (12.5 లక్షల ఎకరాలు) వైట్ బర్లీ పొగాకు, బ్లాక్ బర్లీ, లంకలలో పండించే లంక (నాటు) పొగాకు ఏదైతేనేమి ఏపీలో మొత్తం 7,69,670 మెట్రిక్ టన్నులు ఈ సీజన్లో పండించారు. మొత్తం దేశ ఎగుమతిలో 33 శాతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి కాగా, మంచి క్వాలిటీ అందిస్తున్నది ప్రధానంగా మన రాష్ట్రం నుంచి 30,968 బ్యానర్ల ద్వారా ప్రకాశం జిల్లా, తూర్పు గోదావరి జిల్లా, పశ్చిమగోదావరి జిల్లా, నెల్లూరు జిల్లాలలో కొన్ని ప్రాంతాలు మాత్రమే. అలాగే తెలంగాణలోని భద్రాచలం ప్రాంతంలో కొంతమేర పండిస్తున్నారు.

గత మూడేళ్ల నుంచి గిట్టుబాటు ధర లేక రైతులు శనగలను కోల్డ్ స్టోరేజ్‌లలో పెట్టి ఇబ్బందులు పడుతున్నారు. ఈ సీజన్ పొగాకు కూడా అలాగే అయిందని, రైతులు కోలుకునే పరిస్థితి లేదని, ఒక్కొక్క పొగాకు బ్యారన్‌కు అయిదారు లక్షలు నష్టాలు వస్తాయియని రైతులు, రైతు సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. డీలర్లు ఇంకొక నెల ఇలాగే కాలయాపన చేసి గోడౌన్లు ఖాళీ లేవని, యుద్ధాల కారణంగా షిప్పులు లోడింగ్ కాక ఎగుమతులు ఆగిపోయాయని ఏవేవో కారణాలు చెప్పి కొనుగోలు తగ్గిస్తారని అన్నారు. కాలం గడిచేకొద్దీ అప్పులు తెచ్చిన చోట ఒత్తిడి పెరిగి తక్కువ రేట్లకు అమ్ముకునే పరిస్థితిలు తెస్తున్నారని రైతులు అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అన్ని రకాల వాళ్లకి వరాల జల్లులు కురిపిస్తున్నారని... తమ గురించి కూడా ఆలోచించాలని అన్నదాతలు కోరారు. ప్రభుత్వం రూ.1,000 కోట్ల రూపాయలు కేటాయించి మార్క్‌ఫెడ్ ద్వారా లేదా రాష్ట్ర సొసైటీ ద్వారా ఆక్షన్ లో కొనుగోలుకు వస్తే ఐటీసీ, జీపీఐ లాంటి పెద్ద సంస్థలు కూడా ఆక్షన్ లో మంచి రేటుతో కొంటారని చెప్పారు. లేదంటే క్వింటాలకు కేంద్ర ప్రభుత్వం 3,500 + 1500 ప్రకారం రైతులకు 5,000 ఇచ్చి ఆదుకోవాలని కోరారు.

ప్రపంచానికి పొగాకు పండిస్తున్న యూరోప్ దేశాలైన బెల్జియం, జర్మనీ, ఫ్రాన్స్, నెదర్ ల్యాండ్స్ అలాగే మిడిల్ ఈస్ట్ దేశాలలో అబుదాబి, దుబాయ్, అజ్ మాన్, షార్జా, రసల్ కైమాహ్ తదితర దేశాలలో మామూలు రకం పండిస్తున్నారు. ఆసియాలో ఇండోనేషియా, ఫిలిప్పైన్స్, సింగపూర్, వియత్నం, సౌత్ కొరియా, ఆఫ్రికా దేశాలలో, ఈజిప్ట్, నైజీరియా, అమెరికాలలో కూడా మామూలు రకాలైన బీడీలకి, నమిలి మింగటానికి సరిపోయే ఎండబెట్టే ఆకుల ద్వారా పండిస్తున్నారు. మనదేశంలో గుజరాత్ లో కూడా ఇలాంటిదే పండిస్తారు కానీ అది మామూలు బీడీలకు ఉపయోగపడేది మాత్రమే. 2000-01లో మన దేశం నుంచి 871 కోట్ల విలువైన 1.08 లక్షల టన్నుల పొగాకు ఎగుమతి కాగా, 2024-25 నాటికి 19 రెట్లు పెరిగి 16,728 కోట్ల విలువైన 3.75 లక్షల టన్నులు ఎగుమతి జరిగి లక్షల మందికి ఉపాధి కలిగిందని, వేలకోట్ల లో ప్రభుత్వానికి ఆదాయం వచ్చిందని కావున రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘాల నాయకులు టొబాకో బోర్డు కార్యాలయాల

ముందు, జిల్లా కలెక్టరేట్ల ముందు భారీగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు కనీస మద్దతు ధర ఉండేటట్లుగా చూడాలని ఆదేశించినప్పటికీ ఉపయోగం కనిపించట్లేదు. రైతు సంఘాల ఆధ్వర్యంలో 300 ట్రాక్టర్లతో ఒంగోలును దిగ్బంధనం చేసిన పరిస్థితి ఏర్పడింది.

ప్రస్తుతం జరుగుతున్న ఆక్షన్‌లలో మైసూర్‌లో మేలైన రకం కేజీ రూ.280 నుంచి 315 రూపాయల వరకు, అదే ఏపీలో అయితే అక్కడక్కడ కొన్ని బేళ్లు రూ.275 వరకు కొన్నారు. గత కొన్ని రోజుల నుంచి పూర్తిగా దిగజార్చి 160 రూపాయలకు దించి రైతులను దగా చేస్తున్నారు. ప్రపంచంలోనే మేలైన క్వాలిటీ పొగాకు ఉత్పత్తి ఏపీలో మాత్రమే ఉంది. కానీ బీజేపీ ప్రభుత్వం పొగాకుతో తయారు చేసిన వస్తువులపై గతంలో 18 నుంచి 22 శాతం వరకు సెంట్రల్ ఎక్సైజ్ పన్నులు పెంచింది. ఈ మధ్యకాలంలో 22 నుంచి 40శాతం వరకు పెంచి పొగాకు పరిశ్రమపై ఆధారపడిన కోట్ల మంది నడ్డివిరిచారని... ఆంధ్రప్రదేశ్ కాకతీయ సేవా సమాఖ్య అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పొగాకు పంటకు రైతులు స్వస్తి చెప్పే పరిస్థితులు వస్తాయని, దానిపై ఆధారపడిన కోట్ల మంది రోడ్డున పడతారని, పెంచిన టాక్స్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేసింది. అలాగే పొగాకు రైతులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపి వారి సహకారం కోరాలని... రాష్ట్ర సమాఖ్య విజ్ఞప్తి చేసింది. KV

మళ్లీ పెళ్లి సందడి

తెలుగు లోగిళ్లలో మళ్లీ పెళ్లి సందడి మొదలైంది. నెలన్నర రోజులు పాటు మూఢం, అధిక జ్యేష్ఠ మాసం కారణంగా మంచి రోజులు లేక వివాహాలు జరగలేదు. జూన్ 15 నుంచి నిజ జ్యేష్ఠ మాసం మొదలైంది. జూన్ 18 నుంచి జులై 9 వరకు పరిమితంగా శుభముహూర్తాలున్నాయి. తిరిగి జులై 15 నుంచి ఆషాఢమాసం, గురుమూఢం ప్రారంభమై ఆగస్టు 15 వరకూ పెళ్లి ముహూర్తాలు లేవు. ఆ తరవాత శ్రావణ మాసంలోనే పెళ్లిళ్లకు అవకాశాలు ఉండటంతో ప్రస్తుత సీజన్లో కల్యాణాలు కుదిరిన కుటుంబాల్లో హడావుడి మొదలైంది. మరోవైపు పరిమిత ముహూర్తాల కారణంగా పురోహితులు, ఫంక్షన్ హాళ్లకు, క్యాటరింగ్ వంటి వాటికి డిమాండ్ పెరిగింది. ●

పెళ్లికి ముందు లైంగిక సంబంధాలపై కీలక తీర్పు

ఇద్దరు అవివాహిత వయోజనులు పరస్పర అంగీకారంతో శారీరక సంబంధం పెట్టుకుంటే దాన్ని తప్పుగా చూడలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. తెలంగాణలో ఒక వ్యక్తి ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికవ్వగా... 2014లో ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని బోర్డు పోస్టింగ్ ఇవ్వలేదు. తాజాగా కోర్టు అతడికి అనుకూలంగా తీర్పు చెబుతూ.. శారీరక సంబంధం ఉంటే క్యారెక్టర్‌ని తప్పుబట్టలేమని తెలిపింది. ●

భార్య ఫిర్యాదు చేయడం వేధింపు కాదు

భర్త, అత్తమామలపై వివాహితలు ఫిర్యాదు చేయడానికి సంబంధించి మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తప్పుడు ఆరోపణలని రుజువు అయితే తప్ప పోలీస్ కంప్లయింట్ ఇవ్వడం మానసిక వేధింపుగా పరిగణించలేమని పేర్కొంది. ఓ విడాకుల కేసు విచారణలో ఈ వ్యాఖ్యలు చేసింది. భార్య చేసిన తప్పుడు ఫిర్యాదులతో మానసిక వేదనకు గురయ్యానని, విడాకులు ఇప్పించాలని పిటిషనర్ కోరగా.. ఆధారాలు పరిశీలించిన కోర్టు ఆ విజ్ఞప్తిని తిరస్కరించింది. ●

గణపతి దేవుడా? ప్రతాప రుద్రుడా? కాపయ్య నాయకుడా?

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని సిద్ధిపేట జిల్లాలో గల తోటపల్లి గ్రామంలో ఉన్న కాకతీయుల కాలంనాటి శివుని త్రికూట ఆలయంలో ఒక పురాతన శిల్పం చరిత్ర పరిశోధకుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. ఆ శిల్పంలో ఉన్నది సాక్షాత్తూ కాకతీయ సామ్రాజ్య మహా చక్రవర్తి గణపతి దేవుడు అని చరిత్రకారులు ఈమని శివనాగి రెడ్డి గారు, రామోజు హరగోపాల్ గారు అభిప్రాయ పడుతున్నారు. ఇది కూడా నూటికి నూరు శాతం వాస్తవమే కావొచ్చు. ఎందుకంటే హరగోపాల్ గారు కొన్ని వందల వేల శాసనాలను అధ్యాయనం చేసిన వ్యక్తి. వారికి ఈ విషయాల మీద పూర్తి అవగాహన ఉంది. చరిత్రను నిస్పక్షపాతంగా అధ్యాయనం చేసి వాస్తవిక ఆధారాలతో దాన్ని నిర్మాణం చేయడం హరగోపాల్ గారి తత్వం. అయితే... శాసనాలు కచ్చితంగా లేనందు వల్ల ఈ శాసనంలో ఉంది ఎవరు అనేది నూటికి నూరు శాతం నిర్ధారించ లేము అని కూడా వారు చివరిలో తెలియజేశారు. మరోవైపు చరిత్ర పరిశోధకురాలు అయిన పోలవరపు హైమావతి గారు ఈ శిల్పంలో ఉంది చివరి కాకతీయ చక్రవర్తి అయిన ప్రతాప రుద్రుడు అని అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా దీని బట్టి ఆలోచిస్తే చరిత్రకారుల్లో ఏకాభిప్రాయం లేదని తెలుస్తోంది.

నా విషయానికి వస్తే ఈ శిల్పంలో ఉంది ఓరుగల్లు చక్రవర్తి అయిన ముసునూరి కాపయ్య నాయకుడు ఎందుకు కాకూడదు అనే అభిప్రాయ్యాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఈ విషయాన్ని నేను హైమావతి గారి దగ్గర ప్రస్తావించినప్పుడు నా అభిప్రాయాన్ని కూడా కొట్టి పారేయలేమని నాతో వారు చెప్పారు. సాధ్యాసాధ్యాలను గమనిస్తే..కాకతీయ చివరి ప్రతాప రుద్ర చక్రవర్తి ఢిల్లీ సుల్తానుల చేతిలో ఓడిపోయాక ఓరుగల్లు పేరు సుల్తానుపూర్ గా మార్చ బడింది. త్రిలింగదేశంతో సహా ఓరుగల్లు పరిసరాల్లోని అనేక దేవాలయాలను ఢిల్లీ సుల్తానులు ధ్వంసం చేశారు. తెలుగునేల అరాచక పాలనతో నిండి పోయింది. అలాంటి విపత్కర సమయంలో ముసునూరి ప్రోలయ్య నాయకుడు రేకపల్లిలో స్వతంత్ర కమ్మ రాజ్యం ఏర్పాటు చేసి మహా చక్రవర్తిగా అనేక సంవత్సరాలు ముసునూరి రాజ్యాన్ని పరిపాలించాడు. అతని తరువాత వారి కుమారుడు ఓచి నాయకుడు రేకపల్లి కేంద్రంగా కొంత కాలం పాలన చేసి మరణించాడు. అతని తర్వాత మూడవ కమ్మరాజు ముసునూరి కాపయ్య నాయకుడు రేకపల్లి సింహాసనం అధిష్టించి ఓరుగల్లుని కూడా గెల్చుకుని దాని మీద ముసునూరి వారి విజయ పతాక ఎగురవేశాడు. ఓరుగల్లు పాలకుడైన మాలిక్ మక్బుల్.. కాపయ్య దెబ్బకు ఘోరంగా ఓడిపోయి ఢిల్లీకి పారిపోయాడు. కాపయ్య తన రాజధాని నగరాన్ని రేకపల్లి నుంచి ఓరుగల్లుకు మార్చాడు. ఆంధ్ర దేశాదీశ్వర, ఆంధ్ర సురత్రాణ బిరుదులుతో

బీదరు నుంచి కొల్లూరు వరకు... శ్రీశైలం నుంచి శ్రీ కూర్మం వరకు గల సువిశాల ముసునూరి రాజ్యాన్ని ఓరుగల్లు రాజధానిగా 25 సంవత్సరాలకు పైగా ఏకఛత్రాధి పత్యంగా పరిపాలించాడు. కాపయ్య తన పరిపాలన కాలంలో ఢిల్లీ సుల్తానులు, బహమని సుల్తానులు ధ్వంసం చేసిన అనేక దేవాలయాలను తిరిగి పునర్నిర్మాణం చేశారు.

అందులో ప్రముఖమైనది సూర్యాపేట పట్టణం సమీపంలో ఉన్న పిల్లలమర్రి ఎరకేశ్వర శివుని దేవాలయం. ఈ ఆలయాన్ని బహమనీలు ధ్వంసం చేస్తే కాపయ్య తిరిగి పునర్నిర్మాణం చేసినట్టు ఇక్కడ ఉన్న సుమారు 8 అడుగుల శిలా శాసనం చెబుతోంది. అదే విధంగా తోటపల్లి దేవాలయం విషయంలో కూడా ఎందుకు జరిగి ఉండకూడదు అనేది నా ఆలోచన. ఎందుకంటే.. తోటపల్లి దేవాలయం అటు సబ్బినాడు ప్రధాన కోట అయిన రామగిరికి, ఇటు ఓరుగల్లు మహా నగరానికి అత్యంత సమీపంలో ఉంది. రామగిరిలో కాపయ్య తన బంధువులైన కమ్మ నాయకులు గురిజాల తెలుంగు రాయలను, ముప్ప భూపతిని నియమించి వారితో వైవాహిక సంబంధాలు ఏర్పరుచుకున్నట్టు కవి సామ్రాట్ మడికి సింగన రాసిన "సకలనీతి సమ్మతం" అనే గ్రంథం ద్వారా తెలుస్తోంది. బహుశా పునర్నిర్మాణం అనంతరం మరమ్మత్తులు పూర్తి అయ్యాక గురిజాల కమ్మ నాయకుల ఆహ్వానం మేరకు కాపయ్య సతీసమేతంగా తోటపల్లి ఆలయం సందర్శించి అక్కడ శివునికి అభిషేకం చేసి ఉండవచ్చు.

కాపయ్య పరమ శివ భక్తుడు అని అతని కాలంలో వేయబడ్డ శాసనాల ద్వారా తెలుస్తోంది. శ్రీశైలంలో అనేక యజ్ఞ యాగాదులను

నిర్వహించాడు. శివుని సహస్ర నామావళికి కందయ పెద్దిభట్టు ద్వారా వ్యాఖ్యానం రాయించాడు కాపయ్య. అలాగే, రెడ్డిరాణి అనితల్లి వేయించిన కలువచేరు శాసనం ద్వారా కాపయ్య కాశీ విశ్వనాథుని పాదదాసుడని తెలుస్తోంది. ఇంతటి గొప్ప శివ భక్తుడు కనుకనే తోటపల్లి శిల్పంలో శివునికి అభిషేకం చేస్తున్న ఘట్టాన్ని చెక్కి ఉండవచ్చు. మరొక ఛత్రంలో ఉంది కాపయ్య కుల గురువు అయిన కావచ్చు లేదా స్థానిక రాజు అయిన గురిజాల తెలుంగు రాయలు లేదా గురిజాల ముప్ప భూపతి కావొచ్చు.

ఈ శిల్పంలో ఉంది కాకతీయ గణపతి దేవుడా లేదా మరే ఇతర కాకతీయ రాజో కాకుండా ముసునూరి కాపయ్య నాయకుడు కావటానికి కొన్ని అవకాశాలను ఇక్కడ తెలియజేస్తున్నాను .

1. కాకతీయ ప్రభువులకు ఎంతో కీలకమైన వేయి స్తంభాల గుడి వద్ద గాని, రామప్ప గుడి వద్ద గాని, కోటగుళ్ళ వద్ద గాని ఇలాంటి శిల్పాలు లభించకుండా ఎక్కడో 85 కిలోమీటర్ల దూరంలో పెద్దగా ప్రాధాన్యత లేని తోటపల్లి ఆలయంలో ఉంది అంటే అది ఎంతవరకు నిజం అయ్యే అవకాశం ఉంది అనేది ఎంతో ఆలోచించాల్సిన విషయం.
2. సబ్బినాడు పరిసర ప్రాంతాలతో కాకతీయులకు మరీ ముఖ్యంగా గణపతి దేవునికి ఎలాంటి వైవాహిక సంబంధాలు దాదాపుగా లేవు. అలాంటి అప్రాధాన్యత ప్రదేశంలో వేయి స్థంబాలు, రామప్ప వదిలిపెట్టి శివునికి అభిషేకం చేయడం సాధ్యం అయ్యే విషయమేనా అనేది ఆలోచించాలి.
3. కాకతీయులకు సంబంధించిన ఎలాంటి రాచ ముద్రలు గాని, శాసనాలు గాని ఈ శిల్పం మీద లేకపోవటం ఆశ్చర్యకర విషయం.
4. కాపయ్య శివుని మీద భక్తితో అనేక శివాలయాలు నిర్మించటం లేదా పునర్నిర్మించటం చేశాడు. సాక్షాత్తూ కాశీ విశ్వేశ్వరుడే తన రాజ్యానికి మొదటి ప్రభువుగా భావించి తన రాజ్యాన్ని పాలించాడు. అందుకే సుల్తానులు ధ్వంసం చేసిన తోటపల్లి ఆలయాన్ని తిరిగి నిర్మాణం చేసి అక్కడి శివునికి అభిషేకం చేసి ఉండవచ్చు.

ఏది ఏమైనా శాసనలు లేవు కాబట్టి గణపతి దేవుడా లేక ప్రతాప రుద్రుడా లేదా కాపయ్య నాయకుడా అనేది పూర్తిగా నిర్ధారణ అయితే చేయలేము.

-యడ్లపల్లి అమర్నాథ్,
చరిత్ర పరిశోధకుడు KV
మొబైల్ : 9398245804

7-7-7 రూల్ పాటిస్తున్నారా..?

ఈ మధ్య కాలంలో ట్రిపుల్ సెవెన్ రూల్ వైరల్‌గా మారింది. కొత్తగా పెళ్లి చేసుకున్నవాళ్లు కావొచ్చు... కొన్నేళ్లపాటు వివాహ బంధంలో ఉండి జీవితం రొటీన్‌గా తయారైంది అనుకునే వాళ్లు కావొచ్చు.. ఎవరైనా గానీ ఈ నియమాన్ని పాటిస్తే జీవితాంతం ఆనందంగా ఉండొచ్చట. దాదాపు నలభయ్యేళ్ల పాటు అధ్యయనం చేసి మరీ చెబుతున్నారీ సూత్రాన్ని. ఇంతకీ అదేంటంటే- ఏడు రోజులకోసారి డేట్‌కి వెళ్లడం, ఏడు వారాలకోసారి ఒక రాత్రి బయట గడపడం, ఏడు నెలలకోసారి విహార యాత్రకి వెళ్లడం చేయాలి. ఇది మంచి థెరపీలా పనిచేస్తుంది. 'అదేంటీ మేం రోజూ కలిసే ఉంటాం... ఇంటిపనులూ బయటిపనులూ కలిసే చక్కబెట్టుకుంటాం కదా... మళ్లీ బయటికెళ్లడం ఎందుకు' అన్న సందేహం సహజమే. కానీ ఎలాంటి ఫోన్లూ బాధ్యతలూ లేకుండా ఒకరికొకరు సమయాన్ని కేటాయించుకుని డేట్ ప్లాన్ చేసుకోవడం వల్ల అప్పటివరకూ వాళ్ల మధ్య చర్చకు రాని ఎన్నో విషయాలను అరమరకల్లేకుండా మాట్లాడుకోవచ్చు. పైగా దీనికోసం ప్రణాళిక వేసుకునే క్రమంలో ఒకరి ఇష్టాల్ని ఒకరు గుర్తుంచుకుంటారు. అలాగే ఏడువారాలకోసారి, ఏడు నెలలకోసారి బయటకెళ్లడం వల్ల భాగస్వామి అంతరంగాన్ని క్షుణ్ణంగా అర్థం చేసుకోవచ్చు. ఆలోచనలు, ఆందోళనలు, ఆశలు, కలలు... ఇలా

అన్నింటినీ ఇద్దరూ పంచుకునే వీలు కలుగుతుంది. అంతేనా... ఆ సమయంలో ఎదుటివాళ్లకి నచ్చేలా ఉండేందుకు దంపతులిద్దరూ చేసే ప్రయత్నంతో బంధం మరింత బలపడుతుంది. ఇక ఆలస్యమెందుకు...కొంత జంటలతో పాటు పాత జంటలూ ఒకసారి ట్రై చేయండి మరి.! KV

కమ్మవారి పేరంటాళ్ళు

కవులూరి అచ్చమ్మ

జమీందారు రాజా వాసిరెడ్డి జగ్గభూపతి భార్య అచ్చమ్మ 1765లో భర్త స్వర్గస్తుడు కాగా సహగమనం చేసి, కమ్మవారి పేరంటాళ్ళకు ఆదర్శంగా నిలిచింది. ఆమె స్ఫూర్తితో పెనుగంచిప్రోలు తిరుపతమ్మ 17వ శతాబ్దంలోనే భర్త మరణంతో సహగమనంచేసి పేరంటాలుగా ప్రజలచే పూజలందుకుంటుంది. తిరుపతమ్మ తరువాత ఆమెను అనుసరించి కమ్మవారిలో మరికొందరు స్త్రీలు సహగమనం చేసి పేరంటాళ్ళుగా వెలిశారు.

ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనా కాలంలో మాగల్లు గ్రామంలో అడపా భూషయ్య, పోచమ్మ దంపతులకు అచ్చమ్మ జన్మించింది. కొండవల్లి నమీపంలో కవులూరు గ్రామంలోని బొర్రా చలపతయ్య కుమారుడు పావయ్యతో వివాహం జరిపించారు. అచ్చమ్మ, పావయ్య దంపతులు అన్యోన్యంగా జీవిస్తున్నారు. అచ్చమ్మ తన సౌజన్యంతో గ్రామ ప్రజల మెప్పు పొందింది.

ఒకనాడు పావయ్య పశువుల మేతకు అడవికివెళ్ళి పులి వాతబడి మరణించాడు. పతి వియోగం భరించలేని అచ్చమ్మ భర్త చేతిగోళ్ళను, కాలిగోళ్ళను తీసి దాచి, ఇంటింటికి వెళ్ళి పసుపు, కుంకుమ అడిగింది. ఊరి పెద్దలు సహగమనానికి అంగీకరించలేదు. కలెక్టర్ వద్ద అనుమతి తీసుకుని సహగమనం చేసింది. చితిమంటల్లో దూకబోయే ముందు తాను దేవతయై వెలుస్తానని తనను పేరుతో మూడుసార్లు పిలిస్తే పలుకుతానని చెప్పి సహగమనం చేసింది. ఆమెను పరీక్షించటంకోసం అక్కడ చేరిన గ్రామస్తులు మూడుసార్లు బిగ్గరగా పిలిచారు. తక్షణం అచ్చమ్మ వాళ్ళ ముందు ప్రత్యక్షమైంది. తన మహిమకు నిదర్శనంగా తనకు గుడి కట్టించమని ఆదేశించింది.

మొదట గ్రామస్తులు గుడి కట్టడానికి ఒప్పుకోలేదు. మొయినవోలు నుండి అంకమ్మను తోడు తెచ్చి ఒక వ్యక్తిపై పూనకం వచ్చి చెప్పగా గ్రామస్తులు పూరింట్లో విగ్రహాలు ఉంచి పూజించసాగారు. 1969లో ఒక జ్యోతిష్కుడు ఊరికి నైరుతిమూల అమ్మవారు ఉండటం ఊరికి శుభమని గుడిని బాగు చేయించమనగా అచ్చమ్మ వంశీకులు బొర్రా వెంకటరత్నం గారు పెంకుటిల్లు కట్టించారు. వానలకు ఊరిలో నీరు గుడిలోకి వచ్చేవి. వెంకటరత్నంగారి కుమారుడు వెంకటసుబ్బారావుగారు అమ్మవారి పీఠం ఎత్తు చేయించి గుడిని అభివృద్ధి పరిచారు. ఆయన ప్రస్తుత ధర్మకర్త.

ఈ సహగమనం జరిగి 350 సంవత్సరాలు అయింది. ప్రస్తుతం ఐదవతరం నడుస్తోంది. ఇది సామాన్యశకం 1862 ప్రాంతంలో జరిగిన చరిత్రగా ఊహిస్తున్నారు.

ప్రతి ఏడాది మార్గశిర పౌర్ణమిరోజున కవులూరులో అచ్చమ్మ పాపయ్యల కళ్యాణం ఘనంగా నిర్వహిస్తున్నారు. కుమ్మరి సహాయం చేసినందున పూజారులుగా కుమ్మర్లు వుంటారు. నిత్య దీపారాధన జరుగుతుంది. తిరునాళ్ళు నాలుగురోజులు జరుపుతారు. మొదటిరోజు కుమ్మరి ఇంటివద్ద మైలబోనం పోసిన తరువాత ఊరిలో ఊరేగింపు బయలుదేరుతుంది. రెండవరోజూ ఊరిలో ఊరేగింపు. మొక్కుబడి వున్నవారు అచ్చమ్మ, పాపయ్య ఉత్సవ విగ్రహాలను ఇంటిలోనికి తీసుకునివెళ్లి పాన్పులువేసి, బట్టలు పెట్టి, కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకుంటారు.

మూడవరోజు అంకసేవ. అంకసేవ జరిగేటప్పుడు కొమ్ములవారు, పంబలవారు అంకమ్మ కథాగానం చేస్తారు. అంతకుముందు కొలగోరు కుండతో ధాన్యం కొలత జరుగుతుంది. మానెడు సోలెడు బియ్యం కుండలో పోసి అమ్మవారి ముందు పెట్టి నమస్కరించి మరల ధాన్యం కొలుస్తారు. ధాన్యం అరసోల పెరిగి వుంటుంది. ఇది అమ్మవారి మహాత్మ్యంగా చెబుతారు. అలా పెరిగితే ఈ గ్రామాలలో పంటలు బాగా పండుతాయని ప్రజల నమ్మకం. గ్రామస్తులంతా కలిసి ఒక గొర్రెను అమ్మవారికోసం ప్రత్యేకించి ఉంచి (అంకగొర్రె) అంకమ్మకు బలి ఇస్తారు.

వివాహ సంబంధాల కోసం www.kaakateeya.comను క్లిక్ చేయండి | పాత సంచికల కోసం www.kammavaibhavam.inను క్లిక్ చేయండి

నాల్గవరోజు తలపై గండదీపాలతో మొక్కులు చెల్లిస్తారు. బోనాలు సమర్పిస్తారు. మొదటి బోనం బొర్రా వారిది. రాత్రి సిడిబండి ఊరేగింపు. ఆ రాత్రంతా కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుపుతారు. ప్రభ కట్టి అందులో అంకమ్మ ఉత్సవ విగ్రహాన్ని ఆసీనురాలిని చేసి ముఖ్య రహదారిలో ఊరేగిస్తారు.

పేరంటాళ్ళు స్త్రీలు కనుక పార్వతీదేవితో సమానంగా భావించి పూజింపబడుతున్నారు. పేరంటాళ్ళకు గ్రామదేవతలకు జరిపే పూజా విధానాన్నే అనుసరిస్తున్నారు. సాధారణంగా వారు సహగమనం చేసిన తిథినాడే జాతర చేస్తారు. కొన్నిచోట్ల ఒకరోజు నుండి 15 రోజులు వరకు జాతర జరుపుతారు. పేరంటాళ్ళు సహగమన సమయంలో

-డా. కోనేరు(కోగంటి) లక్ష్మీప్రమీల
మొబైల్:9866221119

ఏ కుటుంబం వారు పూజలు చేయాలని చెప్పారో వారే చేస్తారు. పేరంటాళ్ళు కలలో కనిపించిగాని, ఎవరికైనా పూనకం వచ్చిగాని తమకు గుడులు కట్టి పూజింపమని, ఉత్సవాలు జరుపమని చెబుతారు. ఆ కుటుంబీకులు అది పాటించి ఉత్సవాలు జరుపుతారు. జరపకపోతే తమకు కీడు కలుగుతుందని నమ్ముతారు. ఉత్సవం రోజున పేరంటాలు పుట్టింటివారు, మెట్టినింటివారు మొదటి పసుపు కుంకుమలు ఇవ్వడం, మొదటి పొంగలి పెట్టటం ఆనవాయితీ. పేరంటాళ్ళ గుడులలో అనువంశికంగా కథాగానం చేసే పంబలవారు, కొమ్ములవారు, ముత్తరాసివారు మొదలైన సామాజిక వర్గాలవారు వున్నారు. పేరంటాలు కథాగానం క్రతు నిర్వహణంలో అనివార్యంగా వుండే అంశం. KV

పుట్టింటి ఆస్తిపై భర్తకు హక్కుండదు

హిందూ వివాహిత మహిళ సంతానం లేకుండా మరణించిన సందర్భంలో.. ఆమెకు తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా సంక్రమించిన ఆస్తిపై ఆమె భర్తకు ఎలాంటి హక్కూ ఉండదని హైకోర్టు స్పష్టంచేసింది. ఆ ఆస్తి తిరిగి ఆమె తండ్రి తరపు చట్టబద్ధ వారసులకు (లీగల్ హెయిర్స్) చెందుతుందని పేర్కొంది. హిందూ వారసత్వ చట్టంలోని సెక్షన్ 15(2)(ఏ) ఇదే విషయాన్ని చెబుతోందని తెలిపింది. గిఫ్ట్ డీడ్ రద్దు కారణంగా నెలకొన్న వివాదంపై ఆర్డీవో, జాయింట్ కలెక్టర్ పరస్పరం విరుద్ధ ఆదేశాలివ్వగా.. దీన్ని పరిష్కరిస్తూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చారు.

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పెంటకోట గ్రామంలో చిక్కాల వెంకాయమ్మకు 1.50 ఎకరాల భూమి ఉంది. ఆమె కుమారుడు దత్తాత్రేయకు శ్రీవిరిత, దేవిక మానస అనే ఇద్దరు కుమార్తెలున్నారు. శ్రీవిరితకు బదిరెడ్డి శ్రీరామదొరతో వివాహమైంది. నాయనమ్మ వెంకాయమ్మ శ్రీవిరితకు 1.50 ఎకరాల భూమిని 2002లో గిఫ్ట్ డీడ్గా ఇచ్చారు. దీంతో శ్రీవిరిత పేరు రెవెన్యూ రికార్డుల్లో ఎక్కింది. పాస్ పుస్తకం కూడా పొందారు. ఆమె 2005లో అకాల మరణం పొందారు. దీంతో వెంకాయమ్మ 2007లో గిఫ్ట్ డీడ్ను రద్దు చేశారు. 2011లో రెండో మనవరాలు చిక్కాల దేవిక మానసకు ఆ భూమిని గిఫ్ట్గా రాసిచ్చారు. వెంకాయమ్మ 2012లో కన్నుమూశారు.రెవెన్యూ రికార్డుల్లో దేవిక మానస పేరును చేర్చేందుకు వీలుగా 2017లో నర్సీపట్నం ఆర్డీవో ఉత్తర్వులిచ్చారు. వాటిని సవాలుచేస్తూ శ్రీవిరిత భర్త శ్రీరామదొర అనకాపల్లి జేసీ వద్ద రివ్యూ పిటిషన్ దాఖలు చేశారు. 2023లో జేసీ తన నిర్ణయాన్ని ప్రకటిస్తూ.. ఆర్డీవో ఉత్తర్వులను తప్పుపట్టారు. ఒకసారి గిఫ్ట్ డీడ్ ఇచ్చాక రద్దు చేయడానికి వీల్లేదని, దాన్ని రద్దు చేయాలనుకుంటే సివిల్ కోర్టును ఆశ్రయించాలని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులను సవాలుచేస్తూ దేవిక, ఆమె తండ్రి అదే ఏడాది హైకోర్టును ఆశ్రయించారు. వారి తరపున న్యాయవాది వెంకట సుబ్బరాజు వాదనలు వినిపిస్తూ.. 'హిందూ వారసత్వ చట్టం లోని సెక్షన్ 15(2)(ఏ)కి వ్యతిరేకంగా జేసీ ఉత్తర్వులిచ్చారు. వాటిని రద్దు చేసి దేవిక మానస పేరును రికార్డుల్లో చేర్చేలా ఆదేశించండి' అని కోరారు.

ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి.. హిందూ వారసత్వ చట్టం సెక్షన్ 15(2) (ఏ) ప్రకారం హిందూ మహిళకు తల్లిదండ్రుల నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తిపై ఆమె భర్తకు హక్కు ఉండదని, ఆ దంపతులకు సంతానం లేకపోతే ఆమె కన్ను మూశాక ఆ ఆస్తి తిరిగి ఆమె తండ్రి తరపు వారసులకు చెందుతుందని స్పష్టతనిచ్చారు. వెంకాయమ్మ మొదటి మనవరాలు శ్రీవిరితకు రాసిచ్చిన ఆస్తిపై ఆమె భర్త శ్రీరామదొర హక్కు పొందజాలరని పేర్కొన్నారు. మరోవైపు శ్రీవిరితకు రాసిన డీడు వెంకాయమ్మ రద్దు చేయడాన్ని సైతం శ్రీరామదొర సవాలు చేయడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. బతికి ఉంటే శ్రీవిరిత మాత్రమే గిఫ్ట్ డీడ్ రద్దు చేయడాన్ని సవాలు చేయగలిగేవారని పేర్కొన్నారు. 150 ఎకరాలకు వారసురాలిగా రెవెన్యూ రికార్డుల్లో దేవిక మానస పేరును చేర్చాలని పాయకరావుపేట తహసీల్దారు ఆదేశించారు. KV

విడాకులకు కూలింగ్ సమయంపై ఏపీ హైకోర్టు స్పష్టత

భార్యాభర్తలు ఇక మీదట కలిసి జీవించడానికి అవకాశం లేదని ఓ నిర్ణయానికి వచ్చి వారి మధ్యన ఉన్న వివాదాలను పరిష్కరించుకుని పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నప్పుడు.. చట్టంలో నిర్దేశించినట్లుగా ఆరు నెలలు (కూలింగ్ పీరియడ్) వేచి ఉండాల్సిన అవసరం లేదని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. భార్యాభర్తలు తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకొని కలిసి జీవించడంపై పునరాలోచించేందుకు సహేతుక సమయం ఇవ్వడమే హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13బీ(2) ముఖ్యోద్దేశమని తెలిపింది. పరస్పర అంగీకారంతో విడాకులు కావాలనుకుంటున్న వారి విషయంలో చట్టబద్ధమైన వ్యవధి వరకు వేచి ఉండాలని చెప్పడం వల్ల ప్రయోజనం ఉండదని అభిప్రాయపడింది. అలా చెప్పడం.. ఉభయులనూ మానసిక వేదనకు, ఇబ్బందులకు గురిచేయడం తప్ప మరొకటి కాదంది. విడాకులు పొందాలంటే కూలింగ్ సమయం తప్పనిసరి కాదంటూ సుప్రీంకోర్టు తీర్పులిచ్చిందని గుర్తుచేసింది. ఈ నేపథ్యంలో విడాకుల పిటిషన్ విచారణను ముందుకు జరపాలన్న భార్యాభర్తల అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని ఒంగోలులోని కుటుంబ న్యాయస్థానాన్ని ఆదేశించింది. సాధ్యమైనంత త్వరగా విడాకుల పిటిషన్ పై తగిన ఉత్తర్వులివ్వాలని స్పష్టంచేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఈ మేరకు తీర్పు ఇచ్చారు.

ఒంగోలుకు చెందిన ఓ జంట తమకు విడాకులు మంజూరు చేయాలని కోరుతూ పరస్పర అంగీకారంతో ఫ్యామిలీ కోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన కోర్టు కూలింగ్ పీరియడ్ ను విధిస్తూ విచారణను వాయిదా వేసింది. ఆస్తి పంపిణీ, కుమార్తె సంరక్షణ, భరణం చెల్లింపు, క్రిమినల్ కేసుల ఉపసంహరణ తదితర విషయాల్లో రాజీ కుదుర్చుకున్నామని అందువల్ల తమ విచారణను ముందుకు జరపాలని వారిరువురూ అనుబంధ పిటిషన్ వేశారు. కూలింగ్ పీరియడ్ వరకు వేచి ఉండాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈ అనుబంధ పిటిషన్ ను ఫ్యామిలీ కోర్టు కొట్టేస్తూ.. కూలింగ్ పీరియడ్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆ జంట హైకోర్టును ఆశ్రయించింది. వారి తరపున న్యాయవాది అయేషా అజ్మా వాదనలు వినిపించారు. KV

జీవన మకరందం

చింతను వీడండి.. హాయిగా జీవించండి

చింత ఒక విచిత్రమైన అలవాటు. ఏదో చేస్తున్నామన్న భావనను అది మనలో కలిగిస్తుంది. నిజానికి అది ఏమీ చేయదు. ఒక సమస్యను మనసులో పదే పదే తిప్పుతూ ఉంటే.. అది అరిగిపోతుందని, చిన్నదైపోతుందని మనను నమ్ముతుంది. కానీ సమస్య అలాగే ఉంటుంది. చిన్నదైపోయేది మనమే. రేపు ఏం జరుగుతుందో అని భయపడుతూ.. నేటి ప్రశాంతతను, నిద్రను, ఆనందాన్ని పోగొట్టుకుంటాం. ఇంకా జరగని ఒక సంఘటన కోసం ఇప్పటి నుంచే బాధపడతాం. ఆ సంఘటన ఒకవేళ జరిగితే... రెండుసార్లు బాధ పడ్డట్లే. జరగకపోతే... ఊరికే ఒకసారి బాధపడ్డట్లే. ఏ విధంగా చూసినా, చింత మనకు మిగిల్చేది నష్టమే తప్ప లాభం కాదు.

అడుసుమిల్లి కృష్ణ ప్రియ
ఫోన్ : +140230 95565

చింత అనేది ఒక భ్రమను కలిగిస్తుంది. పరిస్థితి మీద నియంత్రణ సాధిస్తున్నామన్న భ్రమ. చెడును ముందే ఊహించేస్తే అది జరగదేమోనన్న నమ్మకం. చింత మన శక్తిని ఖర్చు చేస్తుంది కానీ దాన్ని పనిగా మార్చదు. చింత భవిష్యత్తులో జీవిస్తుంది. చర్య మాత్రం వర్తమానంలో ఉంటుంది. ఇక్కడ ఒక చిన్న తేడాను మనం గుర్తించాలి. శ్రద్ధ వేరు, చింత వేరు. శ్రద్ధ మనల్ని పని వైపు నడిపిస్తుంది; చింత మనల్ని ఆ పని నుంచి దూరంగా, భయం వైపు లాగుతుంది. ఒక తల్లి తన బిడ్డ కోసం పడే ఆరాటంలో శ్రద్ధ ఉంటుంది . కానీ అదే ఆరాటం చింతగా మారినప్పుడు, బిడ్డ ఎదురుగానే ఉన్నా, ఆమె మనసు మాత్రం జరగని ప్రమాదాల్లో తిరుగుతూ ఉంటుంది. చింత చాలాసార్లు ప్రేమ ముసుగు వేసుకుని వస్తుంది. "నేను నిన్ను ప్రేమిస్తున్నాను కాబట్టే చింతిస్తున్నాను" అని మనకు మనమే సర్ది చెప్పుకుంటాం. కానీ ప్రేమ చేతలతో పనిచేస్తుంది; చింత మాత్రం మనసులోనే తిరుగుతూ, ఎవరికీ ఏ మేలూ చేయకుండా అలసిపోతుంది.

ఇంకా బాధాకరమైన విషయం ఏమిటంటే... చింత మనకు తెలియకుండానే మన చుట్టూ ఉన్నవాళ్లను దూరం చేస్తుంది. మనసు నిండా రేపటి భయాలు ఉన్నప్పుడు, ఎదురుగా ఉన్న మనిషి మాటలు మనకు చేరవు. పిల్లల నవ్వు, స్నేహితుని పలకరింపు, భాగస్వామి చూపు... ఇవన్నీ పట్టించుకోకుండా ఎక్కడో మరో లోకంలో ఉంటాం. చింత మనల్ని వర్తమానం నుంచి లాగేస్తుంది, దానితో పాటు ఈ క్షణంలో మనతో ఉన్నవాళ్ల నుంచి కూడా వేరుచేస్తుంది. శరీరం కూడా ఈ భారాన్ని మౌనంగా మోస్తూ ఉంటుంది. నిద్ర లేని రాత్రులు, బిగుసుకుపోయిన భుజాలు, ఎప్పుడూ అలసిపోయిన మనసు.... ఇవన్నీ నిరంతరం చింత మిగిల్చే గుర్తులే. ఏదో పెద్ద విపత్తు రాకముందే, ఆ విపత్తు గురించిన భయమే మనల్ని కొంచెం కొంచెంగా అరగదీస్తుంది. జరగని దాని కోసం, జరిగే నష్టం ఇది. చింత మనకు పుట్టుకతో రాదు. దాన్ని మనం నేర్చుకుంటాం. కానీ నేర్చుకున్న దాన్ని తిరిగి వదిలించుకోనూవచ్చు. ఒక ఫోన్ కాల్ చేయడం, ఒక ప్రశ్న అడగడం, ఒక ప్రణాళికను కాగితం మీద రాయడం లాంటి చిన్న , మామూలు అడుగులే నిజంగా పరిస్థితిని మారుస్తాయి. ఇవి పెద్దవిగా అనిపించకపోవచ్చు. కానీ చింత ఎంత పెద్దదిగా ఉన్నా, దాన్ని కరిగించేది ఎప్పుడూ ఇలాంటి చిన్న చర్యలే. పర్వతాన్ని ఒక్క చూపుతో దాటలేం; ఒక్కో అడుగుతోనే దాటతాం. పరిష్కారమే లేకపోతే, చింత వల్ల ఏ ప్రయోజనమూ లేదు; ఎందుకంటే అది దేన్నీ మార్చదు.

జీవితంలో కొన్నిసార్లు మన చేతుల్లో నిజంగా ఏమీ ఉండని క్షణాలు వస్తాయి. ఎంత ప్రయత్నించినా మార్చలేని పరిస్థితులు ఉంటాయి. అలాంటప్పుడు చేయగలిగే ఒకే ఒక్క పని – దాన్ని అంగీకరించడం. పోరాడలేని దాని ముందు చేతులు జోడించడం బలహీనత కాదు; అది వివేకం. ఎందుకంటే మన చేతుల్లో లేని దాని గురించి దిగులు పడటం, గాలిని పిడికిట్లో బంధించాలను కోవడం లాంటిది. ఎంత గట్టిగా పట్టుకుంటే అంత ఎక్కువ జారిపోతుంది.ఒక్కసారి వెనక్కి తిరిగి చూడండి. గత ఏడాది, గత పదేళ్లలో మీరు ఎన్నో రాత్రులు నిద్ర లేకుండా బాధపడ్డారు. ఆ చింతలన్నీ ఇప్పుడు ఎక్కడ ఉన్నాయి? వాటిలో చాలా వరకు అసలు జరగనేలేదు. జరిగిన కొన్నింటిని మీరు, మీకే తెలియని ఒక బలంతో, దాటుకుని ఇవాళ ఇక్కడ నిలబడ్డారు. అంటే మిమ్మల్ని కాపాడింది మీ చింత కాదు, మీలోని ధైర్యం. కష్టం వచ్చినప్పుడు దాన్ని ఎదుర్కొనే శక్తి మీలో ఎప్పుడూ ఉంది; దాన్ని ముందుగానే చింతతో వృథా చేసుకోవద్దు.

మనసు రేపటి వైపు పరిగెత్తినప్పుడల్లా, దాన్ని మెల్లగా ప్రస్తుత పరిస్థితికి తీసుకురావాలి. ఒక లోతైన శ్వాస, కాళ్ల కింద ఉన్న నేల, చేతిలోని వేడి కప్పు, కిటికీలోంచి వచ్చే వెలుతురు... ఈ క్షణం నిజమైనది, రేపటి భయం కాదు. వర్తమానంలో నిలబడటం ఒక సాధన. రోజూ కొంచెం కొంచెం చేస్తే అది అలవాటవుతుంది. రేపటి గురించి తలచుకుని కంగారు పడే బదులు, చేతిలో ఉన్న ఈ ఒక్క కప్పును మనస్ఫూర్తిగా ఆస్వాదించడంలోనే అసలు నేర్పు దాగి ఉంది. ఆ ఒక్క చిన్న పనికి సమాధానం ఉంటే.... దాన్ని చేయండి. సమాధానం లేకపోతే... చింతకు పట్టుకోవడానికి ఇక ఏమీ మిగలదు. చింత దేన్నీ మార్చదు. కానీ మనం ఈ క్షణంలో జీవించడం నేర్చుకుంటే, అది ఇంక మన దగ్గర ఉన్నవాటిని దూరం చేయలేదు. చింతను వదిలేయడం అంటే పట్టించుకోకపోవడం కాదు. జీవితాన్ని తిరిగి దగ్గరకు తెచ్చుకోవడం. చేతిలో ఉన్నదాన్ని గట్టిగా హత్తుకోవడం. కన్నీటి తెరలను దాటి, చిరునవ్వుల బాట పట్టాలంటే, ఈ చింతను వదిలి, వర్తమానంలో జీవించడం నేర్చుకోవాలి. KV

వివాహ సంబంధాల కోసం www.kaakateeya.comను క్లిక్ చేయండి | పాత సంచికల కోసం www.kammavaibhavam.inను క్లిక్ చేయండి

త్రిపురనేని కలం

రాజకీయ చదరంగంలో అజేయ శిల్పి చంద్రబాబు నాయుడు

డాక్టర్ త్రిపురనేని హనుమాన్ చౌదరి
ఫోన్: 83093 92687

ఆధునిక భారత రాజకీయాల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి అంతటి సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఉన్న నాయకుడు మరొకరు లేరనడం అతిశయోక్తి లేదు. 1978లో చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి నేటి వరకు ఆయన ప్రయాణం అప్రతిహతంగా సాగుతోంది. 1980లో కేవలం 30 ఏళ్ల వయసులోనే మంత్రి పదవి చేపట్టిన ఆయన, గత 48 ఏళ్లుగా రాజకీయాల్లో నిరంతరాయంగా క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. కాంగ్రెస్, టీడీపీ వంటి వేర్వేరు రాజకీయ వేదికలపైనే కాకుండా, జాతీయ స్థాయిలో పలు కూటములకు నాయకత్వం వహించిన ఘనత ఆయనది.

దేవెగౌడ, ఐ.కె. గుజ్రాల్ వంటి వారు ప్రధానులుగా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు 'యునైటెడ్ ఫ్రంట్' కన్వీనర్‌గా చక్రం తిప్పారు. ఆ సమయంలో ఆయన "సెక్యులరిజం" (లౌకికవాదం) సిద్ధాంతానికి బలమైన ఛాంపియన్‌గా నిలిచారు. అప్పటి ఉత్తరప్రదేశ్ బీజేపీ ముఖ్యమంత్రి కల్యాణ్ సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేయాలని ప్రధాని ఐ.కె. గుజ్రాల్‌కు ఆయన సూచించినట్లు గుజ్రాల్ తన ఆత్మకథలో పేర్కొన్నారు. లౌకికవాదమే యునైటెడ్ ఫ్రంట్ ప్రధాన సిద్ధాంతమని, దానికి భిన్నంగా ఉన్న ప్రభుత్వాన్ని తొలగించడంలో తప్పులేదని నాటి చంద్రబాబు వాదన. లౌకికవాదాన్ని అప్పటి నుంచి ఇప్పటికీ చంద్రబాబు చేతల్లో చూపుతున్నారు. క్రైస్తవులు, ముస్లింల తీర్థయాత్రలకు, అలాగే పాస్టర్లు, ఇమామ్‌లు మౌజమ్‌లకు పెద్ద ఎత్తున కానుకలు, ఆర్థిక సహాయాలు అందిస్తున్నారు."

ఎన్నికల బరిలో చంద్రబాబు నాయుడు ఒక ప్రత్యేక ముద్ర వేశారు. గత కొన్ని దశాబ్దాలుగా చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం ఆయనకు కంచు కోట. 1978 నుంచి ఆయనది విజయాల పరంపరే. నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా, భారత ప్రధానిగా రికార్డు స్థాయి ప్రజాదరణ పొంది ఉండవచ్చు. కానీ ఒక రాష్ట్రానికి 4 సార్లు ముఖ్యమంత్రిగా సుదీర్ఘ కాలం (16 ఏళ్లు 1995-1999, 1999-2004, 2014-19, 2024 నుంచి ప్రస్తుతం) పనిచేసిన రికార్డు చంద్రబాబు నాయుడి సొంతం. నరేంద్ర మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా 13 ఏళ్లు పని చేయగా, బాబు అంతకంటే ఎక్కువ కాలం సీఎం పీఠాన్ని అధిష్ఠించారు.

ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు ఎక్కువ మంది పిల్లలను కనాలని సరికొత్త ప్రచారాన్ని ఎత్తుకున్నారు. మూడవ బిడ్డకు రూ. 30,000, నాల్గవ బిడ్డకు రూ. 40,000 చొప్పున తల్లులకు ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నారు. జనాభా పెరిగితే ఓటర్లు పెరుగుతారని, తద్వారా జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ఎక్కువ మంది ఎంపీల బలం లభిస్తుందని ఆయన వ్యూహం కావచ్చు. అయితే, ఇతరులకు ఎక్కువ మంది పిల్లలను కనాలని పిలుపునిస్తున్న ఈ 'జనాభా ప్రచారకర్త'కు మాత్రం కేవలం ఒక్కరే కుమారుడు. చంద్రబాబు కుమారుడికి కూడా ఒక్కరే కుమారుడు ఉండటం వైచిత్రి. "నీతులు ఇతరులకే, మనకు కాదు" అనే సామెతను ఇది గుర్తు చేస్తుందని కొందరు చమత్కరిస్తుంటారు.

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో ఒక గొప్ప ఐటీ హబ్‌గా మార్చిన ఘనత చంద్రబాబు నాయుడి విజన్‌కు దక్కుతుంది. నేడు ఆయన ఇంద్రుడి రాజధాని అమరావతి వైభవాన్ని తలపించేలా నవ్యాంధ్ర రాజధానిని నిర్మించాలనే సంకల్పంతో ఉన్నారు. అయితే ఈ భవ్య రాజధాని నిర్మాణంతో పాటే కోట్లాది మంది రైతుల జీవనాడి అయిన 'పోలవరం సాగునీటి ప్రాజెక్టు'కు కూడా అంతే సమాన ప్రాధాన్యత ఇవ్వాలని ఇక్కడి ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.

భగవద్గీతలోని ఈ శ్లోకం (2.41) ఇటువంటి సందర్భాలకు సరిగ్గా సరిపోతుంది:

" వ్యవసాయాత్మికా బుద్ధిః ఏకేహ కురునందన ।
బహుశాఖా హ్యనంతాశ్చ బుద్ధయో వ్యవసాయినామ్ ॥ "

భావం: స్థిరమైన సంకల్పం, ఏకాగ్రత కలిగిన మనస్సు విజయానికి దారితీస్తుంది. అలా కాకుండా అంతులేని కోరికలతో చెల్లాచెదురైన మనస్సు మనిషిని గమ్యం నుండి తప్పించి అయోమయంలో పడేస్తుంది.

"ఏది ఏమైనా గడిచిన 5 దశాబ్దాల ఆధునిక ఆంధ్రప్రదేశ్ చరిత్రలో నారా చంద్రబాబు నాయుడు గారి ప్రస్థానం విస్మరించలేదనిది. విమర్శలు, వైరుధ్యాలు, రాజకీయ ఎత్తుగడలు ఎలా ఉన్నా.. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చిన విజనరీగా ఆయన ముద్ర చెరిగిపోనిది. నేడు అమరావతి స్వప్నాన్ని సాకారం చేసే క్రమంలో, పోలవరం వంటి చారిత్రాత్మక బాధ్యతలను మోసే తరుణంలో, భగవద్గీత బోధించిన 'నిశ్చయాత్మక బుద్ధి' (స్పష్టమైన ఏకాగ్రత) ఆయన పాలనకు అత్యంత అవసరం. కాలచక్రంలో గెలుపోటములు, అధికార వైభవాలు తుమ్మెద రెక్కల వలె వచ్చిపోయేవే కావచ్చు, కానీ సంక్షోభాలను సైతం అవకాశాలుగా మలచుకుంటూ సాగిన చంద్రబాబు నాయుడి రాజకీయ ప్రయాణం, భవిష్యత్తు తరాలకు ఒక నిఘంటువుగా, తెలుగు రాజకీయ చరిత్రలో ఒక అప్రతిహత అధ్యాయంగా నిలిచిపోతుంది." KV

నవీన కాలమ్

పెళ్లిళ్ల విషయంలో ఇటీవల కాలంలో చాలా మార్పులు వస్తున్నాయి. ముఖ్యంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే గతంలో ప్రేమను కారణంగా చూపి కులాంతర వివాహాలు కొందరు చేసుకొనేవారు. తప్పనిసరి పరిస్థితుల్లో వేరే కులాల వారితో సంబంధాలు కుదుర్చుకోవాల్సి వచ్చేది. కానీ ఇప్పుడు ట్రెండ్ మారింది. పెద్దలు కుదుర్చుతున్న సంబంధాల విషయంలో కూడా వేరే కులాల సంబంధాల వైపు మొగ్గుచూపుతున్నారు. అందుకు ముఖ్య కారణం ఏంటా అని ఆలోచిస్తే... వారి వారి ఫైనాన్షియల్ స్టేటస్‌కి తగ్గ సంబంధాలు దొరకకపోవడమేనన్న సమాధానం వినిపిస్తోంది. లైఫ్ స్టైల్స్, ఫైనాన్షియల్ బ్యాలెన్సెస్ విషయంలో రాజీపడలేక, ఇక చివరకు కులాల విషయంలో రాజీపడుతున్నారు. కాలాన్ని బట్టి మనమూ మారుతున్నాం. దీనిలో తప్పు ఎంచటానికి లేదన్నది నా అభిప్రాయం.

యలమంచి నవీన
ఫోన్: 93400 99993

కేవలం కులం కోసం పిల్లల పెళ్లిళ్ల విషయంలో తక్కిన వాటిని కాంప్రమైజ్ చేయడానికి తల్లిదండ్రులు సిద్ధంగా లేరు. ఒకప్పుడు కులం మారడమన్న మాటే చాలా చాలా తప్పగా ఉండేది. ఒకవేళ అలా ఇష్టపడి ఎవరైనా కులాంత వివాహం చేసుకుంటే... ఆ పిల్లలని జీవితంలో మళ్లీ ఇక ఎప్పుడూ చూడకుండా ఉండేంతగా ద్వేషించేవారు. సమాజంలో చేయరాని తప్పు చేసిన వారిలా తలదించుకొని నలుగురిలోకి వెళ్లలేనంత చిన్నతనంగా, అవమానంగా భావించి కుంగిపోయేవారు. మార్పు మెల్లిమెల్లిగా వస్తున్నా.. ఇంకా పాతకాలం నాటి ఆలోచన ఉన్నవారు లేకపోలేదు. టూ సైడ్స్ ఆఫ్ ద కాయిన్ చూస్తే... ఎటు నుంచి ఆలోచిస్తే.. అదే సబబు అనిపిస్తుంది. ఒక పక్కనుంచి ఆలోచిస్తే కులం కట్టుబాట్లు దాటి మన రూట్స్‌ని మార్చేది తప్పు అనుకోవచ్చు. మరొకపక్క నుంచి ఆలోచిస్తే పిల్లల ఆనందం వాళ్ల భవిష్యత్తు ముందు కులం కోసం తక్కినవి వదులుకోవడం అవివేకం అనిపిస్తుంది.

ఇదంతా పక్కన పెడితే... ఒకటి, రెండు లక్షలు సంపాదిస్తూ.. కాస్త పొలమో, ఇల్లో ఉన్నవారికి సరి సమానమైన సంబంధాలు ఒకే కులంలో దొరకనప్పుడు వారు సమాజానికి భయపడి వయసు దాటనిచ్చి వారి కులంలోనే ఏదో ఒకటి రెండు లేదా చాలా విషయాలు కాంప్రమైజ్ అయ్యి పెళ్లిళ్లు చేసుకుంటున్నారు. వారికి తక్కువ వారు, వారికన్నా పెద్ద సంపన్నులు కులాన్ని కాంప్రమైజ్ అయ్యి.... వారికి తగ్గ సంబంధాలు వెతుక్కుంటున్నారు.

కుల పత్రిక నడుపుతూ ఇలా నేను చెప్పటం తప్పో ఒప్పో తెలియదు కానీ..ఆలోచిస్తే అనిపిస్తుంది... కాలాన్ని బట్టి మనమూ మారాలేమోనని. ఈ విషయంలో సీరియస్‌గా ఆలోచించాల్సిందే. మీరేమంటారు..? KV

కాకతీయ మ్యారేజెస్
www.kaakateeya.com
kaakateeya.marriages
9390 999 999
9391 999 999

kaakateeya MARRIAGES

వరుడు కావలెను

Cus.ID : 370340

27 సంగలు / 5.7Ft / ఫెయిర్ / B.Tech / Ms, USA, H1 VISA / 100 K / 50 Cr. ఫ్యామిలీ ప్రాపర్టీ. అందమైన వధువుకి USAలో జాబ్ చేస్తున్న వరుడు కొరకు చూస్తున్నారు. సంప్రదించవలసిన నంబర్లు: 9848 944 222, 9390 999 999
Mail : info@kaakateeya.com

Cus.ID : 220391

28 సంగలు / 5.5Ft / ఫెయిర్ / MBBS, MS (GS) 20 Cr. ప్రాపర్టీషేర్. వధువుకి డాక్టర్స్ / వెల్ సెటిల్డ్ బిజినెస్ వరుడు కొరకు చూస్తున్నారు. పూర్తి వివరాలకై సంప్రదించండి.
9848 19 7222, 9390 999 999
Mail : info@kaakateeya.com

Cus.ID : 307073

29 సంగలు / 5.6Ft / ఫెయిర్ / CA, WORKING MNC / B.LORE, 65 LAKH P/A, 25 Cr. ఫ్యామిలీ ప్రాపర్టీ వధువుకి వెల్ సెటిల్డ్ వరుడు కొరకు చూస్తున్నారు. సంప్రదించవలసిన నంబర్లు:
98485 66733, 9390 999 999
Mail : info@kaakateeya.com

Cus.ID : 315277

32 సంగలు / 5.5Ft / ఫెయిర్ / B.Tech, MS (USA) SWE / USA, OPT / 120 K, 6 Cr. ప్రాపర్టి, డైవర్సీ వధువుకి తగిన వరుడు కావలెను. సంప్రదించవలసిన నంబర్లు:
96186 08877, 9390 999 999
Mail : info@kaakateeya.com

వధువు కావలెను

291661

31 సంగలు / 5.10Ft / ఫెయిర్ / /MS, Duke University, USA, H1 VISa/ 225 K, 100 Cr. ఫ్యామిలీ ప్రాపర్టీ, బిజినెస్ ఫ్యామిలీ వరునికి సెటిల్డ్ ఫ్యామిలీ వధువు కావలెను. సంప్రదించవలసిన నంబర్లు: 7674878080, 9390 999 999
Mail : info@kaakateeya.com

Cus.ID : 332800

31 సంగలు / 6Ft / M.Tech, IIT, Phd, USA, Working Groom, Parents గుంటూరు నుండి హైదరాబాద్‌లో స్థిరపడిన సంప్రదాయ కుటుంబం వరునికి ఎడ్యుకేటెడ్ ఫ్యామిలీ, తగిన వధువు కావలెను.
సంప్రదించవలసిన నంబర్లు: 98485 35379
9390 999 999 Mail : info@kaakateeya.com

Cus.ID : 385299

27 సంగలు / 5.11Ft / ఫెయిర్ / MBBS, Ms (GS) Student పేరెంట్స్ బిజినెస్ ఫ్యామిలీ. 25 Cr. ప్రాపర్టీ షేర్ వరునికి సంప్రదాయ కుటుంబం నుండి తగిన వధువు కొరకు చూస్తున్నారు.
సంప్రదించవలసిన నంబర్లు: 935 999 3333,
9390 999 999 Mail : info@kaakateeya.com

Cus.ID : 379093

32 సంగలు / 5.8Ft / ఫెయిర్ / MS (USA) Own Business India, 2 Lak P/M, 15 Cr. ప్రాపర్టీ షేర్, పిల్లలు లేని డైవర్సీ వరునికి తగిన వధువు కావలెను.
సంప్రదించవలసిన నంబర్లు: 9393009493,
9390 999 999 Mail : info@kaakateeya.com

kaakateeya
MARRIAGES

Branches

HYDERABAD - AMEERPET
101,102 & 301
Vijayasree Apartments,
Behind Mangalya Shoping Mall,
MetroPiller No : 1078, Ameerpet,
Hyderabad-500073,
Telangana
Contact : +91 9390999999
Email : info@kaakateeya.com
Timings : 8:30:00 AM to 8:0:00 PM

HYDERABAD - KUKATPALLY
Kaakateeya Marriages 202,
UDAYA KRISHNA COMPLEX,
Bhagyanagar colony,
Opp KPHB Bus Stand, Land mark
Piller no A-743, Above K S Bakers
Hyderabad-500072,Telangana
Contact : +91 7995544886
Email : info@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:0:00 PM

HYDERABAD - DILSUKHNAGAR
Kaakateeya Marriages, H.No.9-118,
Sai Baba Temple Road,
Beside Pullareddy school 2nd gate,
Metro Piller No -1546 Dilsukhnagar,
Hyderabad - 500060,
Telangana
Contact : +91 7995500886
Email : info@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:0:00 PM

BENGALURU - JAYANAGAR
No-141/32, 32nd Cross, 14th Main Road,
Pattabhirama nagar, Jayanagar 4th T
Block, Landmark- KFC 11th Main and near
Nandini Milk booth,
Bengaluru-560011, Karnataka
Contact : +91 7995500448
Email : info@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:0:00 PM

BENGALURU
SHIVANANDA CIRCLE
D.12A/12/1, 1st Floor, Yamuna Bai Road,
Madhava Nagar, Gandhi Nagar,
Bengaluru, Karnataka--560001
Contact : +91 7995500449
Email : info@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:30:00 PM

CHENNAI - TNAGAR
New No : 98, C-3, Muthu Apartments,
Habibulla Road,
Opp Karnataka Sangam School,
T-Nagar, Chennai - 600017,
Tamil Nadu
Contact : +91 9841282222
Email : naveena@kaakateeya.com
Timings : 8:30:00 AM to 7:30:00 PM

CHENNAI - ANNANAGAR
J-1490, 13th main road, G-2 ,
Varun Apartments,
Near Sridevi Hospital Cut,
Annanagar,
Chennai - 600040,
Tamil Nadu
Contact : +91 9340099993
Email : naveena@kaakateeya.com
Timings : 8:30:00 AM to 7:30:00 PM

VIJAYAWADA
Door No : 59-8-12 ,
Opp Alankhar Bakery,
Pinnamaneni Polyclinic Road,
Gayatrinagar, Vijayawada - 520008,
Krishna Dist,
Andhra Pradesh
Contact : +91 7995544995
Email : yvrao@kaakateeya.com
Timings : 8:0:00 AM to 7:0:00 PM

VISAKHAPATNAM
Kaakateeya Marriages,
G-4, Door No 47-10-3/3
Medicherla Towers,
Opp. Fortune inn.Hotel,
Dondaparthi Road, Near Diamond
Park,Visakhapatnam 530016
Contact : +91 7995544996
Email : info@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:30:00 PM

TIRUPATHI
8/66,opp..palani theatre,
Beside Medplus Pharmacy,
first floor
R.C.road,Tirupati-517 501,
Andhra Pradesh
Contact : +91 7995577334
Email : info@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:0:00 PM

RAJAHMUNDRY
Door No : 74-6-8/0, G2 Sai Krishna
Apartments, Opp. Panchamukha
anjaneyaswami Temple street,
Prakash Nagar, Rajahmundry - 533103,
Andhra Pradesh
Contact : +91 7995577330
Email : info@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:0:00 PM

GUNTUR
Beside Sivaleela Apartment,
3/2, Ashok Nagar,
Lakshmi Puram, Guntur- 522002
Andhra Pradesh
Contact : +91 7305997226
Email : info@kaakateeya.com
Timings : 9:30:00 AM to 7:0:00 PM

ELURU
Plot No.104, 1st Floor, Purnachandra
Residency, Dr. Jaganmohana Rao Street,
Fire Station Centre,
Narasimha Rao Pet. (NR Pet),
Opposite Road to Navayuga Hotel,
ELURU - 534006, Andhra Pradesh
Contact : +91 7995544885
Email : info@kaakateeya.com
Timings : 8:0:00 AM to 7:0:00 PM

ONGOLE
Guptha's Square Complex,
Shop No. 14, 2nd Floor,
A-Block,
Beside Satyam Theater,
Ongole, Andhra Pradesh
Contact : +91 7995577331
Email : info@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:0:00 PM

NELLORE
#3,Green Meadows apartments,
Saraswathi Nagar,
Dargamitta,
Nellore-524003,
Andhra Pradesh
Contact : +91 7995577332
Email : info@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:30:00 PM

COIMBATORE
No : 4, Ramakrishna Nagar
New Sidhapudur, Coimbatore - 641044,
Tamil Nadu
Contact : +91 9842314444
Email : naveena@kaakateeya.com
Timings : 8:30:00 AM to 7:30:00 PM

MADURAI
JDARCADE, NO.5L,VINAYAGA NAGAR,
2ND STREET, K.K.Nagar, Opp to Madurai
District Court, Madurai -625020,Tamil Nadu
Contact : +91 9384887888
Email : naveena@kaakateeya.com
Timings : 8:30:00 AM to 7:30:00 PM

VELLORE
Door No 277, Phase 2, 12th Cross,
Sathuvachary, Vellore,
Tamilnadu - 632009
Contact : +91 9842127777
Email : naveena@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:0:00 PM

TRICHY
NO:73/9,1ST FLOOR, JKTOWERS, SALAI ROAD,THILLAINAGAR.
BEHIND KANNAPPA HOTEL, Trichy-620018,Tamil Nadu
Contact : +91 9383199099 Email : naveena@kaakateeya.com
Timings : 9:0:00 AM to 7:30:00 PM

KHAMMAM
HNO 15-1-464, 2nd Floor, Sai Complex, Gattaiah Center
Above Bank of Maharashtra, VDO'S Colony, Khammam,
Telangana-507002. Contact: +91 9841282222 / 9177897788
Timings : 9:0:00 AM to 7:30:00 PM

46 YEARS of TRUST

kaakateeya MARRIAGES

We Are Hiring

JOIN OUR MATRIMONIAL OFFICE TEAM

Client Handling & Match Making

Dealing Telugu & Tamil Communities

Who We're Looking For

- Well spoken and confident women
- Good communication skills
- Passionate about people interaction
- Interested in growth and career exposure

Job Role

- Handle client profiles professionally
- Assist in matchmaking services
- Communicate with families and candidates
- Maintain records and follow ups

Salary & Benefits

- ₹15,000 to ₹20,000 **per month**
- Attractive incentives
- Day shift only
- Friendly work environment

Why Join Us?

- **46+** years trusted brand
- Career growth opportunities
- Supportive team culture

telugu -MARRIAGES.COM- FROM KAAKATEEYA MARRIAGES

tamil -MARRIAGES.COM- FROM KAAKATEEYA MARRIAGES

kannada -MARRIAGES.COM- FROM KAAKATEEYA MARRIAGES

APPLY NOW & START YOUR CAREER JOURNEY

CONTACT US : 9391999999, 9340099993, 7075799529

KAMMAVAIBHAVAM
Telugu Monthly Vol-23, Issue-4 Hyderabad - July 2026
• RNI Reg.No.TEL/2004/12702 (APTEL/2004/12702)

Published on 28/06/2026 • Date of Posting : 2nd & 3rd July 2026
• Posting at BPC-IV Patrika Channel, Nampally, Hyderabad-01
PERIODICAL

46 YEARS of TRUST

కాకతీయ మ్యారేజెస్

మీ నిజమైన జీవిత భాగస్వామి కోసం నమ్మకమైన స్థలం

→ వేలాది ధృవీకరించిన ప్రొఫైల్స్
→ 1980 నుండి నమ్మకమైన మ్యాచ్ మేకింగ్
→ iOS & Android యాప్ అందుబాటులో ఉంది

ఇప్పుడే యాప్
డౌన్‌లోడ్ చేసుకోండి!

kaakateeya MARRIAGES

telugu -MARRIAGES.COM- FROM KAAKATEEYA MARRIAGES

tamil -MARRIAGES.COM- FROM KAAKATEEYA MARRIAGES

If undelivered please return to :
KAMMAVAIBHAVAM, 101,102 & 301
Vijayasree Apts, Opp Kamma sangam,
Maangalya Shopping Mall Backside,
Ameerpet, Hyderabad-500073.

TELANGANA HYDERABAD Ameerpet | Dilsukhnagar | Kukatpally | Khammam
ANDHRA PRADESH VIJAYAWADA Guntur | Eluru | Rajahmundry | Vizag | Ongole | Nellore | Tirupati
KARNATAKA BANGALORE Shivananda Circle, Jayanagar
TAMILNADU CHENNAI Anna Nagar | T. Nagar | Coimbatore | Madurai | Vellore | Trichy

GET IT ON Google Play | Download on the App Store | 9390 999 999

www.kaakateeya.com | www.telugumarriages.com | www.tamilmarriages.com

Printed, Published, Edited & Owned by Y.Chiranjivi Rao, Printed at KALA JYOTHI PROCESS Pvt. Limited, 1-1-605, R.T.C. Cross Roads, Musheerabad, Hyderabad-500 020, Telangana. Published at 118, 120, Sanali Apts, Behind Chermas, Ameerpet, Hyderabad - 500 073, Telangana.
Editor : Y.Chiranjivi Rao. E-mail: kamma2004@gmail.com